102214

DIR. OF INFORMATION & PUBLIC RELATIONS, GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS FILE COPY

సంపుటం 11 సంచిక 226 | అక్టోబర్ హాచ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

12—7—1958 హైదరాబాదు శనివారం | సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. | 4 పేజీలు 7 నయాపైసలు

హిందీవ్యాప్తికై ఆందోళనకర వైఖరికూడదు

న్యూఢిల్లీ, జులై 11: కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి నేడిక్కడ హిందీ శిక్షాసమితి 11వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ హిందీ విషయమై ఆందోళనకరమైన వైఖరిని విరమించి ఒక నిర్మాణాత్మకమైన వైఖరిని హిందీ ప్రచారకులు అవలంబించినప్పుడే హిందీపట్ల ప్రజలకు సుముఖ భావం కలిగించగలమన్నారు. హిందీ అభివృద్ధి ప్రచారంలో ప్రభుత్వానికి సహకరించుడని ఆయన హిందీ సాహితీ పరుల్ని కోరారు.

విచిత్రవ్యాధికి పలువురి మృతి

న్యూఢిల్లీ, జులై 11

ఎన్సిఫెలాటిస్ అనే మెదడుకు సంబంధించిన వ్యాధి లక్నో, నాగపూర్, బొంబాయి, ఢిల్లీ మున్నగు నగరాలలోని పిల్లలకు తీవ్రంగా వ్యాపించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన తెలియజేస్తున్నది. 8 నుండి ఆ రెండ్ల మధ్య వయస్సున్న పిల్లలకే ఈవ్యాధి వస్తున్నది. ఈవ్యాధికి ప్రత్యేకమైన నివారణోపాయం ఏమీ లేదు. జ్వరంవచ్చి ఊరోగి మైమరచిన స్థితిలోఉంటాడు. ఈ వ్యాధికి బొంబాయి, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో చాలామంది చనిపోయారు. దీనినే "విచిత్రవ్యాధి" అని కూడా అంటున్నారు.

ఉత్తరభారత విశ్వవిద్యాలయాలలో దక్షిణదేశభాషలు

తెలుగు, తమిళం, కన్నడం, మలయాళంలో అధమం రెండు ప్రవేశపెట్టబడుతాయి

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ ఈవిషయమై ఆర్థికసహాయం చేస్తుందట

అధ్యాపకుల కనీసవేతనం 200-400 ఉండాలనిసూచన

హైదరాబాద్, జులై 11

దక్షిణదేశ భాషలు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళంలలో అధమం రెండు ఉత్తర భారతదేశంలోని అనేక విశ్వవిద్యాలయాలలో ప్రవేశపెట్టబడుతాయి. వాటికి సహాయం చేయడానికి విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ అంగీకరించినది.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ కార్యదర్శి శ్రీ సామ్యూల్ మత్తయ్ నేడిక్కడ ఈ అంశాన్ని వెల్లడిస్తూ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు రు. 200 నుండి రు. 800 వరకూ కనీస వేతనాన్ని కమీషన్ సిఫార్సు చేసిందనీ, అందుకయ్యే అదనపు ఖర్చులో పురుషులకు 50 శాతం, స్త్రీలకు 70 శాతాన్ని కమీషన్ భరిస్తుంది. జులై 7వ ప్రారంభమైన కమీషన్ సమావేశాలు నేడు ముగిసినవి.

మామను చంపిన వ్యక్తికి జన్మఖైదు

హైకోర్టు డివిజనల్ బెంచిచే విధింపు

హైదరాబాద్, జూలై 11

జస్టిస్ బాసిరెడ్డి, జస్టిస్ సంజీవ రావుగారలతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజనల్ బెంచి తన మామను చంపిన ఒక వ్యక్తిని క్రింది కోర్టు విడుదల చేయడంపై ప్రభుత్వం పెట్టుకొన్న అపీల్‌ను విచారించి నేరస్తునికి జన్మఖైదు విధించినది.

మామ తన బిడ్డను పంపనందుకు ఉద్రిక్తుడై యల్లప్ప అను ఆతను గొడ్డలితో మామను నరికివేశాడు. చనిపోయిన ఆతనిపేరు నాగన్న. కర్నూలు అడిషనల్ జడ్జి ఈ కేసును విచారించి యల్లప్ప గొడ్డలితో మామను కొట్టి చంపగలుగగశక్తి కలిగిలేడని అభిప్రాయపడి విడుదలకు తీర్పునిచ్చాడు.

సోషలిస్టుపార్టీ జోనల్ సమావేశాలు

హైదరాబాద్, జులై 11

సోషలిస్టుపార్టీని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్ని చర్చించడానికై రాష్ట్ర సోషలిస్టుపార్టీ అధ్యక్షకార్యదర్శులు జిల్లా కార్యదర్శుల జోనల్ సమావేశాలు త్వరలో జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్, మైసూరు, తమిళనాడ్ కేరళ మండలి సమావేశం ఆగస్టు మూడోవారం కేరళలో జరుగుతుంది.

ఏడుగురిని చంపిన వ్యక్తికి ఉరిశిక్ష

ఎందుకు చంపినదీ చెప్పలేదు

గ్లాస్గో, జులై 11

ఐదుగురు స్త్రీలు, ఒక పదేండ్ల బాలునితో సహా మొత్తం 7 గురిని హత్య చేసిన పీటర్ మాన్యుయల్ అనేవానిని నిన్న ఉరితీశారు.

వారి నందరినీ చంపిన తరువాత తన మాటమాత్రం చెప్పకోన్నాడు. కాని వారి నెందుకు చంపినదీ యింతవరకూ చెప్పలేదు. 16 రోజుల విచారణ అనంతరం మే 29న అతనికి శిక్ష విధించారు. ఆ విచారణలో తన తరపున మాన్యుయల్ ఏ వాదించాడు.

అతడు అనేకసార్లు దొంగతనాలు చేశాడు, చనిపోయిన ఏడుగురు ఒక కుటుంబానికి చెందినవారే.

ఈ హత్యాకాండకు ముందు మాన్యుయల్ ఒక 17 సంవత్సరాల బాలికను చెరచకుండా, ఏమీ దొంగిలించకుండా చంపి పాతిపెట్టాడు. (యు.పి.ఐ)

జర్మనీ సమస్య పరిష్కారం

ప. జర్మనీ సూచనకు కృశ్చేవ్ తిరస్కృతి

బెర్లిన్, జూలై 11

శిఖరాగ్ర సమావేశం జరగడానికి పశ్చిమ రాజ్యాలే అవరోధాల్ని కల్గిస్తున్నవని సోవియత్ ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రసంగిస్తూ అన్నారు.

జర్మనీ సమస్య పరిష్కారానికు అగ్రరాజ్యాల రాయబారులతో శాశ్వత కమిటీని నెలకొల్పాలనే ప్రతిపాదనను ఆయన త్రోసివేశారు. ఈ సమస్యా పరిష్కారం జర్మన్ వారికి సంబంధించినది మాత్రమేనని ఆయనన్నారు.

పశ్చిమ జర్మనీ పార్లమెంటు అట్టి కమిటీ ఏర్పాటును సూచించినది.

రెండు జర్మనీల అవగాహనం ద్వారా మాత్రమే జరగవలసిన జర్మనీ ఐక్యత సత్వరం జరగకుండా చేయడానికి ఆ సూచన ఉపయోగపడగలదని ఆయనన్నారు.

యుగోస్లేవియా నాయకుడు కృశ్చేవ్ తీవ్రంగా విమర్శించి వారిపై తగు చర్యల్ని తైతీసుకోవలసిందిగా కృశ్చేవ్ సూచించారు.

తెలంగాణాకు వర్తింపచేయబడే బిల్లులు

అన్నీ ప్రాంతీయ కమిటీకి పంపబడాలని ప్రతిపక్ష నాయకుని వాదన

హైద్రాబాద్, జులై 11

రాష్ట్రపు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి విస్తరించబడే లేక ఉభయ ప్రాంతాల చట్టాల ఏకీకృతంచేసే అన్ని బిల్లుల తెలంగాణా ప్రాంతీయ కమిటీకి మరియు సెలక్టు కమిటీలకు నివేదించాలని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యకోరారు.

"తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల చట్టాల ఏకీకృతం చేసేప్పుడు వాని గూర్చి సవివరంగా చర్చించడం అవసరం. తెలంగాణాకు వర్తింపచేయబడే వీటియిన్నీ బిల్లులు ప్రాంతీయ కమిటికి పంపబడిన ఇక్కడి సభ్యులకు ఈ ప్రాంతానికి సంబంధించిన శాసనాల రూపొందించడంలో తమను సంప్రదిస్తున్నారన్న విశ్వాసం అధికంకాగలదు." అని శ్రీ సుందరయ్య ప్రతిపక్ష ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వం మంత్రిమండలి స్థాయిలో అధికార సలహాదారులతో చర్చించి అన్ని విషయాల తేల్చివేశామని సంతృప్తిపడటం తగదని ఆంధ్రకు ఏదిమంచో అది తెలంగాణాకు తప్పనిసరిగా మంచి కావాలని ఎక్కడా లేదన్నారు.

శ్రీ సుందరయ్య తమ పార్టీ ప్రాంతీయ కమిటీకి అధిక ప్రాధాన్యమిస్తున్నదన్నారు. తెలంగాణా ప్రజలకుగల భయసందేహాల తొలగించడం అవసరమన్నారు.

త్వరితగతిని పయనించే రవాణా నౌకలు

కలకత్తా, జులై 11

అమెరికా, ఇండియాల మధ్య నౌకలద్వారా సామగ్రిని శీఘ్రంగా చేరవేసే కార్యక్రమం జూలై మొదటి తేదీనుంచి ప్రారంభమయింది. ఈ నౌకాయానాన్ని అభినందిస్తూ ఇండియాలో అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్తు బంకర్ ఒక సందేశం పంపించారు.

"ఆర్థికాభివృద్ధికిగాను భారతదేశం సాహసోపేతంగానూ, దృఢ నిశ్చయముతోనూ చేస్తున్న ప్రబల ప్రయత్నానికి, ఇండియా అమెరికాలమధ్య భారతీయ నౌకలద్వారా వ్యాపారం సాగటమనేది ఎంతోదోహదమిస్తుంది" అని ఆ సందేశంలో తెలిపారు. ఇండియా అమెరికాల మధ్య నౌకల ద్వారా వ్యాపారం నడిపేటందుకు జర్మనీ నుంచి ఐదు రవాణా నౌకలు కొన్నట్లూ, అవి ఇండియా నుంచి అమెరికాకు నెలరోజుల లోపుగానే చేరుకొనే శక్తి గలిగి ఉన్నట్లూ అధికారులు తెలియజేశారు.

కేరళతో ఆంధ్రపోటీ?

అభినందింపతగునని శ్రీ సుందరయ్య

హైద్రాబాద్, జులై 11

కేరళ యూనివర్సిటీ చట్టంలో ఏమైనా తొలగింపబడిన అంశాలుంటే రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తప్పక కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీదృష్టికి తేగలదని ప్రతిపక్ష నాయకుడు పి. సుందరయ్య సూచించారు.

యూనివర్సిటీ ఉంపాగాలకు నామినేషన్ల చేయడం విషయం కేరళ విశ్వవిద్యాలయ చట్టం ఆంధ్ర విశ్వవిద్యాలయం బిల్లుకన్నా ఏమాత్రం బాగాలేదని ఒక పత్రికా విలేఖరి అనగా సుందరయ్య పైవిధంగా జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేరళ యూనివర్సిటీ చట్టం మునుగుతో తన దోషాలను మరుగుపరచుకొనడం సరిగాదని ఆ చట్టంలో ఏమైనా అప్రజాస్వామిక నిబంధనలు ఉన్న యెడల వానిని గూర్చి రాష్ట్రపార్టీ కేరళ ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ద్వారా తెలుపగలదని వివరించారు. కేరళ ప్రభుత్వంతో ఆంధ్రపోటీ పడదలుస్తే అభినందింపవలసినదేనని కేరళ పరిపాలనలో ఎన్నో అభ్యుదయకరమైన మార్పులు తీసుకొని రాబడినవని అన్నారు వీరు. కేరళలో ప్రభుత్వం పూర్తిగా కమ్యూనిస్టులది కాదని అందు స్వతంత్రులు గూడా ఉన్నారని స్వతంత్రులంటే పూర్తిగా నిజమైన భావనలో స్వతంత్రులని వివరించారు.

వాతావరణం కంట్రోలు పరిశోధన

వాషింగ్‌టన్, జులై 11

వాతావరణం కంట్రోలుకు సంబంధించి క్రమబద్ధమయిన పరిశోధనా కార్యక్రమం నిర్వహించటానికి నేషనల్ సైన్సు ఫౌండేషన్‌కు అధికారమిచ్చే బిల్లు ఒకటి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సంతకానికి వచ్చింది॥ యీ కార్యక్రమంలో సౌరమండలంలోకక్షల్లోలంవలన వాతావరణంమీదకలిగే ప్రభావమూ, భూగోళ వాతావరణ ప్రవాహాలను కంట్రోలుచేసే అంశాలు పెద్దపెద్ద తుఫానులకు మూల కారణాలు, మేఘాల చలనానికి సంబంధించిన డయినమిక్స్, వర్షాలకు, మంచుకు కారణాలు, ఖగోళ సిద్ధాంతములో విద్యుచ్ఛక్తి పాత్ర వగయిరా విషయాలు చేరి ఉంటవి.

దేశంలోని పలుచోట్లు కుంభవృష్టి నష్టాలు

బొంబాయి- పూనాలమధ్య రైళ్ళరాకపోకలు బంద్: షోలాపూర్‌వద్ద నదిలో 8 మంది మృతి

బొంబాయి, జులై 11

నేడు ఎడతెగని వర్షాల ఫలితంగా బొంబాయి - పూనాలమధ్య రైళ్ళు నిలిచి పోయినవి. మద్రాసుకు వెళ్ళే రైళ్ళుకూడా యిబ్బందికి గురియినవి. బొంబాయి మెయిల్, ఎక్సుప్రెస్ రద్దుచేయబడినవి. రైలు ప్రయాణికులకు రైల్వే అధికారులు హెచ్చరిక చేశారు కూడా.

గుజరాత్‌లో

అహ్మదాబాద్, జులై 11; సబర్మతి సరస్వతి మున్నగు గుజరాత్‌లోనినదులన్నీ పొంగినవి. ఈప్రాంతాలలో ఎడతెగని వర్షాలుపడుతున్నవి.

8 మంది మునక

షోలాపూర్, జులై 11; బొంబాయి పూనాలలో అధికవర్షాలకు భీమానది పొంగినందున యిక్కడికి 16 మైళ్ల దూరంలోగల బేగంపూర్ గ్రామంలో ఒకబోటుమునిగి 8 మంది మునిగి చనిపోయారు. అందున్న మరో ఐదుగురు ఈతసహాయంతో ఒడ్డుచేరారు.

బొంబాయిలో ఎన్నడూలేని వర్షాలు

బొంబాయిలో 100 ఏండ్ల లో ఎన్నడూలేనంతటి వర్షాలు ఈపడు కురిసినవి. ఇప్పటికే 60 అంగుళాల వర్షం పడింది. కాణాపూర్తిగా వర్షపు నీటిలో మునిగిపోయింది,

పూనా—బొంబాయి మార్గం నిలిచిపోయింది. కళ్యాణిరైల్ జంక్షన్ వర్షాలకు మిగిలిన నగరంలో చేరుపడిపోయింది. కళ్యాణిలో నిలిచిపోయిన ప్రయాణికుల కొరకు సెంట్రల్ రైల్వే అధికారులు వి.టి.స్టేషన్‌నుండి ప్రత్యేక రైలులో ఆహారం పంపారు.

కోసీ నదిపరదలు

దర్భాంగ, జూలై 11: కోసి, కమ్లు, బలాన్ మున్నగు నదులు పొంగి ప్రవహిస్తున్నవి. నదీ సమీప గ్రామాల ప్రజలు చాల భయకంపితులయినారు. ఈ ప్రాంతాలలో అధిక వర్షాలకు పంటలనష్టంకూడ సంభవించినది.

నల్లగొండ తాలూకా రైతుల దుస్థితి

పశువులమేత మరియు తిండిగింజల కొరత

నల్లగొండ, జులై 11

ఈ తాలూకా అంతటా పశువులకు మేతకొరత ఏర్పడి బక్క పశువులు మరణిస్తున్నవి. తాలూకాలో రెండు సంవత్సరములనుండి సరియైన వర్షాలు లేనందున పంటలన్ని పాడై ఈ సంవత్సరము పశువులమేత మరియు తిండిగింజల కొరత ఏర్పడి ప్రజలు ఆందోళన పడుతున్నారు.

గత సంవత్సరము తగినన్ని వర్షాలు కురువక, చెర్లు కుంటలు నిండక తరి పంటలు చాలా నష్టమైనవి. వేసంగి పంటలప్పుడు బావులు పూడికలు తీయడమువలన రైతులవద్ద వున్న ఆ కాస్త ధాన్యముకూడా కూళ్ళకిందికే అయిపోయినవి. వేరుశనగకూడ దెబ్బతిన్నది. మిరుపతోటలు, పొగాకు, ప్రత్తి, ఆముదము మొదలగు వ్యాపార పంటలన్నికూడా నాశనమై రైతులకు పెట్టుబడులుకూడా గిట్టుపాటు కాలేదు. అందువలన రైతులకు తిండిగింజలు మరియు మేతకొరత ఏర్పడడమే కాకుండా, ఆర్థికంగా కూడా చాల దెబ్బతిన్నారు. తిరిగి ఈ సంవత్సరము వరాలు చాల వెనుకకు అయ్యి ఒక మోస్తరుగా కురిసినందున విత్తనాలు వేయడముకూడా కొందరి రైతులకు అదున్లు దాటిపోయినవి. కొందరు రేగళ్లలో ఇంతవరకు విత్తనాలు వేయలేదు. వ్యవసాయ పనులు సాగక పోయినా, దొడ్లోవున్న పశువులకు మేత తప్పడము లేదు. రైతుల వద్ద వున్నకొద్ది పాటిమేత ఏనాడో అయిపోయింది అయినా మేతకావాలి కాబట్టి రైతులు ఎన్నో తంటాలుపడి చాలా దూర దూరముపెళ్ళి, లారీలపైన బండ్లపైన అధిక ధరలకు అనగా నాలుగున్నర అయిదు రూపాయలకు మోపుగడ్డి మరియు ఏడు రూపాయలకు బిగు చొప్పును కొనుక్కొని వస్తున్నారు. వర్షాలు రోహిణి మృగశిర కార్తులలో కురిసినట్లయితే రైతులు పచ్చిగడ్డి మేపేవారు. ఆరుద్రకార్తిలో వర్షాలు పడుతున్నందున ఇంకా భూమి పచ్చబడలేదు. అయినా ఇప్పుడు మేతకావాలి కాబట్టి కొందామంటే రైతుల చేతిలో డబ్బులేదు. పాడుకార్లు కూడా కాలపరిస్థితులను చూచి అప్పులు ఇవ్వడము తగ్గించుకున్నారు.

తెలుగు, తమిళం, కన్నడం, మలయాళంలో అధమం రెండు ప్రవేశపెట్టబడుతాయి

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ ఈవిషయమై ఆర్థికసహాయం చేస్తుందట

అధ్యాపకుల కనీసవేతనం 200-400 ఉండాలనిసూచన

హైదరాబాద్, జులై 11

దక్షిణదేశ భాషలు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళంలలో అధమం రెండు ఉత్తర భారతదేశంలోని అనేక విశ్వవిద్యాలయాలలో ప్రవేశపెట్టబడుతాయి. వాటికి సహాయం చేయడానికి విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ అంగీకరించినది.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ కార్యదర్శి శ్రీ సామ్యూల్ మత్తయ్ నేడిక్కడ ఈ అంశాన్ని వెల్లడిస్తూ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు రు. 200 నుండి రు. 800 వరకూ కనీస వేతనాన్ని కమీషన్ సిఫార్సు చేసిందనీ, అందుకయ్యే అదనపు ఖర్చులో పురుషులకు 50 శాతం, స్త్రీలకు 70 శాతాన్ని కమీషన్ భరిస్తుంది. జులై 7వ ప్రారంభమైన కమీషన్ సమావేశాలు నేడు ముగిసినవి.

మిల్లుబట్ట అధికోత్పత్తికి పరిమితి

నిర్ణయించబడాలనీ, చేనేత పరిశ్రమకు న్యాయం కల్గించాలనీ శ్రీ వీరభద్రరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 11

ఆంధ్ర చేనేత కార్మికుల సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ ఐ. వీరభద్రరావు వస్త్రపరిశ్రమ సమస్యల్ని పరిశీలించడానికి భారత ప్రభుత్వము ఏర్పాటుచేసిన కమిటీకి ఒక మెమోరాండంను సమర్పిస్తూ మిల్లుబట్ట అధికోత్పత్తికి పరిమితిని నిర్ణయించాలనీ, చేనేత పరిశ్రమ న్యాయమైన అభ్యర్థనల్ని పరిశీలించాలనీ కోరారు.

భారత ప్రభుత్వం ఈకమిటీని నియమిస్తూ చేనేతపరిశ్రమనుగురించి ప్రస్తావించనందుకాయన విచారం వ్యక్తపరిచారు. చేనేత పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించేవారెవరూ ఈకమిటీలోచేర్చుకోబడలేదు. అనేకమందికి పనికల్పించే వస్త్రపరిశ్రమలోని ఈ ప్రధానరంగాన్ని ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయనన్నారు. (యు.పి.ఐ)

తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 45కు మించరాదు

విద్యామంత్రికి ఐదుగురు ఎం ఎల్. సి.ల మెమోరాండం

హైదరాబాద్, జులై 11

ఆంధ్ర, తెలంగాణల ఉపాధ్యాయుల నియోజక వర్గాలనుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికైన శ్రీయుతులు కాళోజీ నారాయణరావు, సింగరాజు రామకృష్ణ, యం.వి. పురుషోత్తం, కె. మనోహరరావు, పి. శ్రీరామమూర్తిగారలు విద్యామంత్రి పట్టాభి రామారావుకు ఒక మెమోరాండంను సమర్పిస్తూ తరగతికి 45 గురు విద్యార్థులనేపరిమితికిమించి ఎక్కువమందిని చేర్చుకోవాలని జిల్లా విద్యాధికారులు ఆంధ్రలోని సెకండరీ పాఠశాలలకు ఉత్తర్వుచేసే అధికారాన్ని రద్దుచేయాలని కోరారు. ప్రభుత్వం యిటీవలనే ఈ అధికారాన్నిచ్చినది.

విద్యార్థుల సంఖ్య పెంచడం వలన సమర్థత తగ్గునని, కొందరు ఉపాధ్యాయులు తొలగించబడవచ్చునని ఆ మెమోరాండం పేర్కొన్నది.

శనివారాలలో ఒంటిపూట పని చేయడాన్ని తొలగించాలనీ, రిటైరింగ్ వయస్సుగా 60 సంవత్సరాలను నిర్ణయించాలనీ, ఉపాధ్యాయుల పిల్లలకు మెట్రిక్యులేషన్ వరకూ ఉచిత వేతనాలను మంజూరి చేయాలనీ, తెలంగాణ ప్రభుత్వోపాధ్యాయుల సంఘం సమర్పించిన 13 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపాలనీ కూడ ఆ మెమోరాండం కోరుతున్నది.

ఈ ఎం. ఎల్. సి. లు విద్యాశాఖ కార్యదర్శినికూడ కలుసుకొన్నారు. ఆయన, మంత్రి వారుపేర్కొన్నఅంశాల్ని శ్రద్ధగా పరిశీలిస్తామని హామీ యిచ్చారు.

కొత్త కొలతలు తూనికలు

కమ్యూనిటీ బ్లాకుల ద్వారా ప్రచారం

న్యూఢిల్లీ, జులై 11

దేశంలో దశాంశ పద్ధతి కొలతలు, తూనికల ప్రచారానికి కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజక్టులు వినియోగించబడుతాయి.

రెండేళ్ళలో పాతకొలతలు, తూనికల స్థానాన్ని ఆక్రమించవలసిఉన్న ఈ కొత్త విధానం వచ్చే అక్టోబర్ 1 నుండి కొన్ని ప్రాంతాలలో అమలు జరుపబడును.

దేశంలో ప్రస్తుతం 2400 కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులున్నవి, ప్రతి బ్లాకులో ఈ కొత్త కొలతలు, తూనికలు ప్రదర్శించబడును, వాటిని చూసే గ్రామస్థులలో ప్రచారం కావడానికి అవి ఉద్దేశించబడుతాయి.

పాత వాటికి, కొత్తవాటికి సంబంధం ఏమిటో గ్రామస్థులకు తెలియజెప్పబడును.

ఈ కొత్త విధానాన్ని వివరిస్తూ కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ తయారుచేసిన ఫిల్ము బ్లాక్ పాంతాలలో ప్రదర్శించబడుతుంది.

చార్మినార్ మధ్యగల ఫౌంటెన్ తొలగింపు

అక్రమమని శ్రీ నటరాజన్

హైద్రాబాద్, జులై 11

చారిత్రాత్మికమైన చార్మినార్ మధ్యగల ఫౌంటెన్‌ను తొలగించినందుకు పురాతత్వ పరిశోధనాశాఖ చర్యను సవాలుచేస్తూ, న్యాయవాది శ్రీ నటరాజన్ నగర ప్రథమ తరగతి మేజిస్ట్రేట్ రాయ్ మోహన్‌లాల్ ముందు ఫిర్యాదు చేశారు, అది ప్రాచీన కట్టడాల రక్షణ చట్టం ప్రకారం నేరమని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర ఎన్.జి.ఓ.లకు రు. 10 తాత్కాలిక సహాయం

మంజూరిచేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ నిప్పర్తి విజ్ఞప్తి: పరిశీలిస్తానని మంత్రి హామీ

హైద్రాబాద్, జూలై 11

శ్రీ నిప్పర్తి వెంట సుబ్బయ్య, ఎం. ఎల్. సి. (కాం) నేడు వేతనాల సంఘ అధ్యక్షుడైన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలసి జీవనవ్యయ ప్రమాణం దినదినం పెరిగిపోతున్న కారణంగా ఆంధ్ర ఎన్.జి.ఓ.లకు అందరికీ కరువుభత్యం రు. 10 పెంచుతూ తాత్కాలిక సహాయాన్ని ప్రకటించాలని కోరారు.

ప్రశ్నావళిలో తగు సమాచారం లేదని ఆయనన్నారు. తాత్కాలిక సహాయం ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తుందని, ప్రశ్నావళిని రివైజ్ చేయడం జరుగుతుందనీ మంత్రి ఆయనకు హామీయిచ్చారట.

శ్రీ వెంకటసుబ్బయ్య సంఘసభ్యుడైన ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజును కూడ కలసి వెంటనే తాత్కాలిక సహాయాన్ని ప్రకటించవలసిన అవశ్యకతను పేర్కొన్నారు.

మద్రాసు, మైసూర్ రాష్ట్రాలలో మధులిమెమోపర్యటన

హైద్రాబాదు, జులై 11

జులై 23 నుండి ఆగస్టు 14 వరకు సోషలిస్టుపార్టీ చైర్‌మన్ మధులిమాయె మైసూర్ తమిళనాడు లందు పర్యటించగలరు.

ఈ మధ్య హైదరాబాద్‌లో సమావేశమైన నేషనల్ కమిటి రాష్ట్రపార్టీలకై చైర్‌మన్ సెక్రెటరీలు జిల్లా సెక్రెటరీల ప్రాంతీయ శిబిరాలు నిర్వహించి సంస్థ ఎదుర్కొంటున్న సమస్యల చర్చించాలని నిర్ణయించినది. దక్షిణ మండలంలో ఆంధ్రప్రదేశ్ మైసూర్ తమిళనాడు కేరళలు ఉన్నవి. ఈ మండల జోనల్ క్యాంపు కేరళలో ఆగస్టులో జరుగుతుంది. ఇక పశ్చిమ మండలంలో మహారాష్ట్ర గుజరాత్ సౌరాష్ట్రాలు ఉన్నవి. వీనికై ఆగస్టు ఆఖరులో అహ్మదాబాద్‌లో శిబిరం నడుపబడుతుంది. ఈ క్యాంపులు మూడు రోజుల పాటు నడుపబడుతవి.

వేతనాల సంఘంచే ప్రశ్నావళి విడుదల

హైద్రాబాద్, జులై 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిటీవల నెలకొల్పిన వేతనాల సంఘం వేతనాలస్థాయి, సర్వీసు పరిస్థితులు, సౌకర్యాలు, ఆర్థిక చిక్కులు మున్నగు అంశాలపై విస్తృతమైన ప్రశ్నావళిని జారీచేసింది. ఈ ప్రశ్నావళి ప్రతులు శాసన సభ్యులకు పంపించబడినవి.

ప్రభుత్వోద్యోగుల జీతాల్ని హెచ్చించడానికయ్యే ఖర్చును పుంజుకోడానికి తగు ఆదాయ మార్గాల్ని సూచించవలసిందిగా ఈ కమిటీ కోరింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు అవరోధం కల్గించే సిఫార్సును చేయవలదని ప్రభుత్వం ఈ సంఘాన్ని కోరింది.

ఒకేప్రాంతంలోఒకేవిధమైనపనిచేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రస్తుతజీతాల వ్యత్యాసాన్ని గురించి అభిప్రాయమివ్వాలని కూడ ఈ కమిటీ కోరుతున్నది.

రిటైరింగ్ వయస్సు, రిటైర్‌మెంటుకు అవసరమైన కనీస సర్వీసు, పెన్షన్లు స్కేలు గ్రాట్యుయిటీలనుగురించి కూడ ఈ ప్రశ్నావళిలో పేర్కొనబడింది.

ప్రభుత్వోద్యోగులలో ప్రమోషన్ల విషయమై మెరిట్, సీనియారిటీలను ఎంతవరకు పాటించాలనే అంశాన్ని కూడ ఈ ప్రశ్నావళిలో పేర్కొనడం జరిగింది. సమర్థతను పెంపొందించడానికి ప్రత్యక్షంగా రిక్రూట్‌చేయడానికి ట్రెయినింగ్‌ను గురించి కూడ ఈ కమిటీ పేర్కొన్నది.

బ్యాంక్ పరిశ్రమను జాతీయం చేయాలి

హైద్రాబాద్, జులై 11

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ పనివారల ఫెడరేషన్ ద్వితీయవార్షికోత్సవంలో బ్యాంక్‌లు పనిచేస్తున్న తీరుపై లహిరంగ విచారణ జరపాలనీ, సత్వరమే బ్యాంక్ పరిశ్రమను జాతీయం చేయాలనీ కోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

బ్యాంక్ మేనేజిమెంట్లు అయా బ్యాంక్ యూనియన్లను గుర్తించాలని కూడ కోరబడింది

బోనసు చెల్లింపు, హైదరాబాద్-సికిందరాబాద్ నగరాల్ని 1వ తరగతి ప్రాంతంగా అప్‌గ్రేడ్ చేయడం, బ్యాంక్ అవార్డు ప్రయోజనాలను సహకార బ్యాంకులకు రాష్ట్రంలోని బ్యాంకులకు అప్పగించడంపై కూడ తీర్మానాలు చేయబడినవి.

ఆగస్టు 27 నుండి 30 వేల మంది కార్మికుల సమ్మె

విజయవాడ, జులై 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక సమావేశం జులై 13 వ తేదీన శ్రీ కె. ఎల్. నరసింహం ఎం.పి. అధ్యక్షతలో యిక్కడ జరిగింది.

ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలోని వివిధ ప్రభుత్వశాఖలకు, పరిశ్రమలకు చెందిన 18 రిజిస్టర్డ్ యూనియన్లు తాలూకు 150 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి, బి. ఎస్. మహాదేవ్ సింగ్‌లు ప్రసంగించారు

తమ కనీస అభ్యర్థనల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకుంటే ఆగస్టు 27 తేదీ సాయంత్రము ప్రారంభం కానున్న సమ్మెలో ప్రభుత్వ సంస్థల కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశం ఒక తీర్మానంచేసింది.

మహాదేవ్ సింగ్ వివరణ

హైదరాబాద్, జులై 11 ఈసమ్మెలో 80,0000 కార్మికులు పాల్గొంటారని బి. ఎస్. మహాదేవ్ సింగ్ పేర్కొన్నాడు. (ఎ ఎన్.ఎస్.)

ఇండో-ఆఫ్ఘన్ వ్యాపార ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 11

ఇండియా—ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్యగల వ్యాపార ఏర్పాట్లను మరో సంవత్సరంపాటు పొడిగిస్తూ నేడు కాబూల్‌లో సంతకాలు జరిగినవి, ఈ విషయమై ఉభయ దేశాల ప్రతినిధివర్గాల మధ్య గత రెండురోజులుగా చర్చలు జరుగుతున్నవి.

పాకిస్తాన్ సైనికుల దుండగ చర్యలు

కరీంగంజ్ (అస్సాం), జులై 11

రాటు సమీపంలో భారతగడ్డపై వరిపంటను సేకరిస్తున్న రైతుల్ని పాకిస్తాన్ దళాలు నేడు నానా హింసలూ పెట్టినవి.

కరీంగంజ్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అక్కడికి వెళ్ళి పరిస్థితిని పరిశీలించారు.

ఆసియా-ఆఫ్రికా రచయితల మహాసభకు సన్నాహాలు

తాష్కెంట్, జులై 11

ఆసియా ఆఫ్రికా రచయితల మహాసభ జరపడానికి సోవియట్ సన్నాహక సంఘం ఇక్కడ సమావేశమైంది. ఇండియా, సైనా ఐక్య అరబ్ రిపబ్లిక్, సోవియట్ యూనియన్, జపాన్ దేశాల రచయితల ప్రతినిధులు మాస్కోలో జరిపిన సన్నాహక సమావేశ ఫలితాల గూర్చి సంఘాధ్యక్షుడు షరాఫ్ రషీదోవ్ నివేదిక చదివారు. ఈ మహాసభ అభ్యుదయ రచయితలను సన్నిహితంగా తీసుకువచ్చి, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి, శాంతికి, దేశాల మైత్రికి సాగే సమష్టి పోరాటంలో వారి కృషిని సంఘటిత పర్చడంలో అది జయప్రదమవుతుందని సోవియట్ సాహిత్య వర్గాల వారి విశ్వాసం అన్నారాయన.

యూనియన్, స్వపరిపాలక రిపబ్లిక్‌లలోని మహాసభ సన్నాహాల గురించి యింకొక నివేదిక చదవబడింది. రచయితల సంఘాలు మహాసభ సన్నాహాలను చురుగ్గా సాగించాలని సన్నాహక సంఘం సూచించింది.

ఆసియా ఆఫ్రికా రచయితల మహాసభలో పుస్తక ప్రదర్శనం ఏర్పాట్ల గురించి కూడా యీ సంఘం చర్చించింది.

టోకు ధరల సూచి

1957-58 వ సంవత్సరం వివరాలు

న్యూఢిల్లీ, జూలై 11

భారతదేశంలో టోకు ధరల సూచి 1956-57 వ సంవత్సరం మొదటి ఎనిమిది నెలలలోనూ పెరిగి, చివరి నాలుగు నెలలలోను తగ్గి, 1957-58 వ సంవత్సరం మొదట్లో మళ్లీ పెరిగి 1957 వ తత్వాత క్రమంగా పెరిగినట్లు భారత ప్రభుత్వ ఆర్థిక సలహాదారుల కార్యాలయం నేడొక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ప్రకటనలో యింకా ఇలా పేర్కొంటూ 1956 ఏప్రిల్ లో సూచి 108.7, 1957 జనవరిలో 108.7, 1957 ఆగస్టు 1956 ఆగస్టులో 105.4 వున్నది. సంవత్సరానికి సూచి 108.4 పెరిగాక నూటికి 12 వంతులు, ఇంధనం, విద్యుచ్ఛక్తి, కంచెన లైనులు సూచి నూటికి 9 వంతులు, ఆహార వస్తువుల సూచి నూటికి 4 వంతులు పారిశ్రామిక ముడి వస్తువుల సూచి నూటికి 0.4 వంతులు పెరిగాయి.

శాంతియుత ప్రయోజనాలకే శాస్త్రవిజ్ఞానం

జూలియొ క్యూరీ ప్రకటన

బెర్లిన్, జులై 11

పశ్చిమ జర్మనీలోని లిండావ్ నగరంలో ప్రస్తుతం జరుగుతున్న నోబెల్ బహుమాన విజేతల సమావేశంలో పాల్గొంటున్న ప్రపంచ శాంతి సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఫ్రెడెరిక్ జూలియొ క్యూరీ ఒక ప్రకటన చేశారు. దీనిని ఎ-డి-ఎన్- వార్తాసంస్థ ప్రసారం చేసింది. సకల దేశాల ప్రతినిధులు అణ్వస్త్రాలనే నిరాయుధీకరణ అంతర్జాతీయ సహకారాల స్టాక్‌హోమ్ మహాసభ నిరాయుధీకరణ సమస్యలకూ, ప్రపంచ వ్యాపారాభివృద్ధికి సంబంధించిన సమస్యలకూ పరిష్కారాన్ని కనుగొనాలి.

శాస్త్ర విజ్ఞానాభివృద్ధిని గురించి చెబుతూ జూలియొక్యూరీ, శాస్త్ర విజ్ఞానం శాంతి పరిస్థితులలో మాత్రమే క్రమంగా నిరంతరాభివృద్ధి చెందగలదు అన్నారు. శాస్త్ర విజ్ఞాన విజయాలు శాంతికీ, మానవజాతి అభ్యుదయానికీ మాత్రమే దోహదం కావాలి. అధిక సంఖ్యాక శాస్త్రజ్ఞులు శాస్త్ర విజ్ఞానాభివృద్ధిపట్ల తమకుగల బాధ్యతను గుర్తిస్తున్నారు. అయితే మానవజాతి శ్రేయస్సుకై కృషి చేస్తున్న శాస్త్రజ్ఞులకూ, తమ జ్ఞానాన్ని యుద్ధోన్మాదానికై వినియోగించుకొనిచ్చే వారికీ మధ్యగల వ్యత్యాసాన్ని స్పష్టంగా గమనించాలి అన్నారు జూలియొ క్యూరీ. (టాస్.)

చేనేతకు, కుటీర పరిశ్రమలకు వేర్వేరు కేంద్రసహకార సంస్థలు

హైదరాబాద్, జులై 11

రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంస్థలకు ఇతర కుటీర పరిశ్రమలకు వేర్వేరు కేంద్ర సహకార సంస్థల ఏర్పరచుటకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినది.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఎ డి. రమాకాంతరావు ఎమ్. ఎల్. సి. చేనేత డైరెక్టరు సి. జోసఫ్ రెడ్డిగారిని కలసి ఇట్టి కేంద్ర సంస్థల వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా కోరారు.

విళంబి సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి
రా. 1-0 కృత్తిక. రా. 8-37
ప. వ. 2-5 మొ; 4-21 వరకు.
(శాలివాహన శకము: 21-4-1880)
1958 జూలై 12 శనివారము.

ఆగవద్దు

నది ప్రవహిస్తుంది. పిదప అది సముద్రములో కలుస్తుంది. కాని నది తిరిగి యథాప్రకారముగా ప్రవహిస్తుంది అదే విధముగా యీ ఉద్యమము ముందుకు సాగిపోతూ వుండవలసినదే. లభ్యమైన భూమిని పంపిణీచేయండి. వెళ్ళండి, కార్యశూరులు కండి.

—వినోబా

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 జూలై 12
శనివారము

విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు

ఇప్పటివరకు పాఠశాలలు తెరచి నెలరోజులు గడచిపోయినప్పటికిని, విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు లభించుటలేదు. ఇందుకు కారణము ప్రభుత్వ ప్రకటనలో జరిగిన ఆలస్యమే. ఈ ఆలస్యము వలన విద్యార్థులకు చాల నష్టము జరుగుచున్నది; పాఠాల బోధన క్రమముగాజరుగు అవకాశము తొలగిపోవుచున్నది; కొంచెము కష్టపడినచో ఉత్తీర్ణులు కాగల విద్యార్థులు పుస్తకాలు సకాలములో లభించనందువలన ఉత్తీర్ణులు కాకపోవు ప్రమాదము కనుపించుచున్నది. ఈ ఆలస్యమునకు ప్రభుత్వపక్షాన చెప్పిన కారణాలు సంతృప్తికరముగా లేవు. ఏ పరిస్థితులలోనైనను సకాలములో పాఠ్యగ్రంథాల నిర్ణయమును ప్రకటించవలసిన బాధ్యత ప్రభుత్వముమీద కలదు.

ప్రాథమిక తరగతుల పాఠ్యగ్రంథాలమట్టుకు వానినియీ సంవత్సరము ప్రభుత్వమే ప్రకటించవలెననునిర్ణయము చేయబడియుండెను. మొదలు నిర్ణయించుకొనిన ప్రకారము ప్రభుత్వము బాలశిక్షణతోపాటు అయిదు ప్రాథమిక తరగతుల పాఠ్యగ్రంథాలు ప్రచురించు బాధ్యతను తీసికొనినది. కాని యీ బాధ్యతను విద్యాశాఖ సరిగా నిర్వహించలేకపోయినది. అయిదు పుస్తకాలకు బదులుగా యీసారి అయిదవ తరగతి పుస్తకము ఒక్కటి మాత్రమే ప్రభుత్వము ప్రకటించుచున్నది. కడమ నాలుగు తరగతులకు గత సంవత్సరపు పుస్తకాలే పాఠ్యగ్రంథాలుగా నుండగలవు. ఈ నిర్ణయముకూడ చాల ఆలస్యముగా ప్రకటింపబడినది. ఇందువలన గత సంవత్సరపు అయిదవ తరగతి పాఠ్యగ్రంథాల ప్రచురణకర్తలకు నష్టముకలిగి, వానియందొక విధమైన విచక్షణచూపుట జరిగినది. ఇది సరియైన పద్ధతి కాదు. మొదలు నిర్ణయించుకొనినట్లు అయిదు పుస్తకాలు ఒకే పర్యాయము ప్రకటించవలసియుండెను.

ప్రకటించబడిన పుస్తకాలలో గూడ చాలఅవకతవకలుఉన్నట్లు పత్రికలలో తీవ్ర విమర్శలు చెలరేగుచున్నవి. అయిదవ తరగతి పాఠ్యగ్రంథములో భాష మరియు విషయము రెండును లోపభూయిష్టములుగా నున్నట్లు విమర్శలు తెలుపుచున్నవి. బుద్ధుని గూర్చిన పాఠము గ్రంథకర్తల అజ్ఞానమును తెలుపుటయేకాక మన జాతీయతకు, విశాల దృక్పథమునకు అవమానము కలిగించునట్టిదిగా నున్నది. ప్రభుత్వము ప్రకటించిన పాఠ్యగ్రంథాలలో ఇటువంటి తప్పులు గోచరించుట అత్యంతశోచనీయము. ఈ గ్రంథకర్త లెవరో తెలియదు. కాని వారికి ఆధునిక విద్యాసమస్యలు తెలిసినట్లు కానరాదు. భాషాదృష్టితోకూడ యీ అయిదవ తరగతి వాచకము సంతృప్తికరముగా లేదు.

పూర్వపు హైద్రాబాదు రాష్ట్రమున వివిధ విషయాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ఆయా ఉపసంఘాలు నిర్ణయించిన తరువాత వీని నన్నింటిని పరిశీలించి, సమీక్షించు ఉన్నతాధికారసంఘమొకటి యుండెడిది. కాని యీ సంవత్సరము ఆ సంఘమును రద్దుచేసినట్లు తెలియుచున్నది ఇది సరియైన పద్ధతి కాదు. పూర్వపు హైద్రాబాదు రాష్ట్రములోనుండిన పద్ధతులన్నియును మంచివనియు, మద్రాసురాష్ట్రములోని పద్ధతులన్నియు మంచివనియు ఆలోచించు మనస్తత్వము సరియైనది కాదు. ఈ మనస్తత్వము తొలగిపోవలసిన ఆవశ్యకత కలదు. మంచి పద్ధతి యే వ్యవస్థయందున్నప్పటికిని గ్రహించుటకు సిద్ధముగా నుండవలెను. ప్రాథమిక, మాధ్యమిక మరియు ఉన్నత పాఠశాలల పాఠ్యగ్రంథాలు రచించువారు అందుకు తగిన సమర్థత కలిగియుండవలెను. కాని పేరు ప్రఖ్యాతులనుబట్టి గ్రంథకర్తలను నిర్ణయించుపద్ధతి సరియైనదికాదు. పాఠశాలలలో కనీసము పది సంవత్సరాలైనను బోధనానుభవము కలిగినవారినే గ్రంథకర్తలుగా నిర్ణయించవలెను. ఉపాధ్యాయ వృత్తికి ట్రెయినింగ్ అనివార్యమని మనము భావించుచున్నప్పుడు పాఠ్యగ్రంథాల రచనకు ఇలా ట్రెయినింగ్ మరింత అత్యవసరమను సత్యము సర్వజనాంగీకారమైనది. రసవంతమైన సాహిత్యమును సృష్టి చేయగల కవులు, పండితులు పాఠ్యగ్రంథాలను రచించుటలో సమర్థులు కాకపోవచ్చును. కావున పాఠశాలలలో బోధనానుభవము కలిగి, ట్రెయినింగ్ పొంది, చిన్నపిల్లల మనస్తత్వపరిశీలనలో అనుభవముపొంది ఆధునిక విద్యాసమస్యలతో మంచి పరిచయము కలిగిన గ్రంథకర్తలను విద్యాశాఖ నిర్ణయించుకొనవలసియుండును. ఈ సంవత్సరము యీ పాఠ్యగ్రంథాల విషయమై జరిగిన అవకతవకలను ఇక ముందు నివారించుటకు ప్రభుత్వము గట్టియేర్పాటులు చేయవలసి యుండును.

పబ్లిక్ హెల్త్ డైరెక్టర్

డాక్టర్ నాయుడు నియామకం

హైదరాబాద్, జులై 11

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ హెల్తు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. ఆర్. నాయుడు పబ్లిక్ హెల్తు డైరెక్టరుగా నియమింపబడినారు.

వివిధ దేశాల ఉత్పాదన శక్తి పెంపుదల కృషికి తోడ్పాటు

సాంకేతిక సహకార కార్యక్రమంలో ముఖ్యాంశం

కొత్తఢిల్లీ, జులై 11

వివిధ దేశాలలో ఉత్పాదక శక్తిని పెంపొందించే కేంద్రాలు ఏర్పాటు చేసుకుని, వాటిని నిర్వహించుకొనటంలో ఆయా దేశాలకు సహాయపడటం సాంకేతిక సహకార కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం. ఈ దేశాల వారికి అమెరికాలో సాంకేతిక విషయాలలో శిక్షణ గరిపించటం కూడా ఇందులో ఒక భాగంగా ఉంటుంది.

ఇటీవలనే భారతదేశంలో జాతీయ ఉత్పాదనశక్తి సంస్థ (ప్రొడక్టివిటీ కౌన్సిల్) యు ఎస్. సాంకేతిక సహకార సంస్థ తోడ్పాటుతో ఏర్పాటు చేయబడింది.

ఈనాడు చిలీనుండి జపాను దాకా అనేక దేశాలలో ఇటువంటి సంస్థలు ఏర్పాటై ఉన్నవి. మెక్సికో, చిలీ, జపాను, ఇరాక్, పాకిస్తాను, టర్కీ, అఫ్ఘనిస్తాన్, భారతదేశం, ఇజ్రేల్, జర్మనీ, ఫ్రాన్సు, కొరియా, తైవాన్, నెదర్లాండ్సు, ఫిలిప్పిన్సు, లెబనాన్, ఇంకా ఇతర దేశాలలోనూ ఇట్టి సంస్థలను అమెరికన్ పారిశ్రామిక ప్రవీణులు ఇచ్చిన సలహాల ననుసరించి ఏర్పాటు చేశారు.

ఈ అమెరికా సాంకేతిక సహకార కార్యక్రమం ప్రారంభించింది మొదలు 6,000 అమెరికన్ పారిశ్రామిక సంస్థలూ విద్యాసంస్థలూ 60 దేశాలకు చెందిన 80,000మందికిపైగా వ్యక్తులను ఆహ్వానించి శిక్షణ గరిపినవి.

ఇతర దేశాల నిపుణులు సాధారణముగా తడవకు 6 మొదలు 12 మంది వరకు ఉండే బృందాలుగా అమెరికా సందర్శిస్తుంటారు. వీరు అమెరికాలో 5,6 వారాలపాటు ఉంటారు. అయితే వీరు ఉండేకాలం వారివారి పరిశీలనాంశాలమీద ఆధారపడి ఉంటుంది.

ఈ బృందాలు అమెరికాలో ఉండగా అక్కడ పరిశ్రమలు చేసే తీరు పరిశీలించటం మొదలు, ఆయా వ్యాపార సంస్థల విధానాలు (పాలసీలు), కార్మిక యజమాని సంబంధాలు, మార్కెట్లు, ఉత్పత్తి వ్యయం, ఉత్పత్తిలో అనుసరించే పద్ధతులు ఇంకా ఇట్లా వాటికి సంబంధించిన అనేక విషయాలను గురించి యజమానులతోనూ, కార్మికులతోనూ చర్చించటం వరకు నిర్విరామమైన కార్యక్రమం ఉంటుంది.

కమ్యూనిజం నిరోధానికి పాశ్చాత్య ప్రపంచం అనుసరించే పటుతర మార్గాలలో సహకారం ఒకటి. అందువల్లనే సోవియట్ యూనియన్ అదే పనిగా ఈ కార్యక్రమాన్ని విమర్శిస్తూ ఉంటుంది. అయితే అట్లా చేయటంలో కమ్యూనిస్టులు తరచు మాటల్లోనూ, క్రియల్లోనూ స్వవచో వ్యాఘాతాలకు గురి అవుతుంటారు. సోవియట్ రష్యా తన అగ్రశ్రేణి గృహనిర్మాణ, వ్యవసాయ నిపుణుల బృందం ఒక దానిని క్రియాత్మకమైన సాంకేతిక అనుభవాలు పొందటానికని అమెరికా పంపినప్పుడు తెలిసో తెలియకనో ఇదే చేసింది.

యుగోస్లావియా నుంచి బోరాగి (డ్రాగోనే) జనరల్ మేనేజర్ మైనింగు పద్ధతులు పరిశీలించే నిమిత్తం అమెరికా వచ్చి వెళ్ళాడు. ఆయన స్వదేశానికి తిరిగి వెళ్ళిన అనంతరం ఇట్లా వ్రాశాడు. "మా గనులలో ఒక దానిలో అదివరకు ప్లాంటేషన్ దశలో జరిగే పని 89 శాతం ఉండేది. అయితే అమెరికాలో పొందిన అనుభవాలను ఆచరణలో పెట్టగా ఇది 92.8 శాతానికి పెరిగింది. ఇందువల్ల సంవత్సరానికి 700 టన్నుల రాగి అదనంగా ఉత్పత్తి అవుతుంది."

ఈ సాంకేతిక సహకార కార్యక్రమం పరంగా అమెరికన్ ప్రవీణులు ఇతర దేశాలకు వెళ్ళి అక్కడ ఉత్పాదనశక్తి అభివృద్ధి సంస్థలు నెలకొల్పటంలో తోడ్పడటం ఉత్పత్తి పద్ధతులు గురించి సలహా లివ్వటం వంటి పనులు చేస్తారు. కాగా ఇతర దేశాల నిపుణులు ఈ కార్యక్రమం పరంగా అమెరికావచ్చి తమ తమ నైపుణ్యం పెంపొందించుకుంటారు.

ఈవిధంగా అమెరికన్ అంతర్జాతీయ సహకారసంస్థ తాలూకు ప్రవీణులు, సాంకేతికులు 2,600 మంది వివిధ దేశాలలో వివిధ కాలాలపాటు ఉండటానికి నియోగించబడినారు. ఏరుగా 1,400 మందికిపైగా అమెరికన్ ప్రైవేటు సంస్థల శాలూకు సాంకేతిక నిపుణులు ఐ.సి.ఏ. సంస్థతో కాంట్రాక్టుద్వారా ఇదే కృషి చేస్తున్నారు.

భారత దేశం నుంచి 400 మంది

భారతదేశం 400మంది తన సాంకేతిక నిపుణులను అమెరికాలోనూ తదితర దేశాలలోను ఆధునిక పద్ధతులలో శిక్షణ నిమిత్తం పంపింది. ఇక అమెరికానుంచి భారతదేశానికి 174 మంది సాంకేతికులు ఉత్పాదనశక్తి పెంపొందించే పద్ధతులను గురించి నేర్పడానికి వచ్చారు.

కొరియాలో అమెరికన్ నిపుణులు స్థానికులకు మరింత నైపుణ్యం గలిగిన ఇంజనీర్లుగాను, మెకానిక్కులుగాను, వ్యవసాయదార్లుగానూ, దుకాణాల పనివారుగాను తయారు కావటంలో తోడ్పడినారు కాగా కొరియా నుంచి విద్యార్థులు, సాంకేతికులు అమెరికా తదితర దేశాలు వెళ్ళి 2నెలలుమొదలు సంవత్సరం వరకు వివిధ కాలాలపాటు ఉండి అక్కడి పద్ధతులు అభ్యసించారు. ఈ కార్యక్రమంక్రింద 293 మంది కొరియన్లు అమెరికాలోను, మరి 18మంది తదితర దేశాలలోనూ శిక్షణ పొందారు.

ఈ కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తమైనవి. మధ్య ప్రాచ్యం, దూర ప్రాచ్యం, మధ్య, దక్షిణ అమెరికా ప్రాంతాలు ఇట్లా సర్వత్రా ఇవి విస్తరించి ఉన్నవి. ఇట్లా పరస్పరభావాలు వినిమయం చేసుకోవటమనేది ఈ చెప్పిన పనుల విషయాలకే పరిమితం కాదు. ఇందువల్ల కలిగే సాంఘిక సాంస్కృతిక ప్రయోజనాలు సైతం అనేకం ఉంటవి.

ఇట్లా భావ వినిమయంవల్ల అమెరికాకు ఎంతో ప్రయోజనం చేకూరింది. ప్రపంచంలో ప్రతి ప్రాంతాన అమెరికాకు స్నేహితులుఏర్పడినారు. సత్సంబంధాలు ఏర్పడి సద్భావానికి ప్రాతిపదికలుగా ఉపయోగపడుతున్నవి. ఈసద్భావం ఇతోధికమైన ఆర్థికసంబంధాలు, వివిధ సంస్కృతుల సంప్రదాయాల అధిక తరావగాహనం వంటి అనేక విధాల ఉపయోగపడుతున్నది.

శాంతియుత సహకారం ద్వారా వివిధ ప్రాంతాలవారి పరిజ్ఞానాన్ని ఒకచోట సమీకరిస్తే సకలమానవకోటి కల్యాణానికి అది తోడ్పడగలదన్న ప్రబల విశ్వాసంతో అనేక దేశాల స్త్రీ పురుషులు చేదోడువాదోడుగా కలిసిమెలిసి కృషి చేసే మహా పవిత్రమైన కార్యక్రమ మిది. ఇది ఉభయతారకమైనది.

వచ్చే జనరల్ అసెంబ్లీలో అల్జీరియా సమస్య

చర్చకు పెట్టాలని ఆఫ్రికా-ఆసియా రాజ్యాల అభ్యర్థన

న్యూయార్క్, జులై 11

సెప్టెంబర్‌లో జరుగబోవు సంయుక్త రాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో చర్చనీయాంశంగా అల్జీరియా సమస్యను తీసుకోవాలన్న విజ్ఞాపనపై 18 రాజ్యాలు సంతకాలు పెట్టాయని ఈ విజ్ఞాపన జులై 16 వ తేదీన సమితి ప్రధాన కార్యదర్శికి అందివ్వబడగలదనిసమితిలోని ఆఫ్రికా ఆసియా రాజ్యాల కూటమి ప్రతినిధి ఒకరు తెలిపారు.

అల్జీరియా సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశంగా గ్రహించాలని కోరుతున్న రాజ్యాలు ఇవి:-

జపాన్ అఫ్ఘానిస్తాన్ టర్కీ ఇండోనీషియా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సూడాన్ మలయా మొరాకో సౌదీ అరేబియా లిబియా, యమన్ పాకిస్తాన్ ఇరాన్ జోర్డాన్ ఇరాక్ ట్యూనీషియా బర్మా

మరిన్ని రాజ్యాలు గూడా ఈ విజ్ఞాపనపై సంతకాలు చేయనున్నాయి. సమితి ఆసియా ఆఫ్రికా రాజ్యాల కూటమిలో మొత్తం 28 దేశాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనను కనీసం 25 దేశాలయినా బలపరచవచ్చును. అల్జీరియా సమస్య ఫ్రాన్సు ఆంతరంగిక వ్యవహారం కాదని సమితి దీనిని ఫ్రాన్సు ఉత్తర ఆఫ్రికాలో మధ్య సమస్యగా గ్రహించాలని న్యూయార్కులోని అల్జీరియా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ప్రతినిధి మహ్మద్ యాజిద్ కోరారు.

3 లక్షలమంది పట్టభద్రులకుఉద్యోగసాధన

ఎంప్లాయిమెంటు ఆఫీసుల తోడ్పాటు

న్యూయార్కు, జులై 11

వారివారి శక్తియుక్తులను బట్టి, చదువులను బట్టి, అభిరుచులను బట్టి తమ తమ వృత్తులు ఎన్నుకొనటంలో 8,00,000 మంది హైస్కూలు సీనియర్లకు స్టేట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసులు తోడ్పడినట్టు అమెరికా కార్మిక శాఖ మంత్రి మిచెల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జట్లుగా సలహాలివ్వటం, వృత్తిసమాచారప్రచారము, వ్యక్తులకు విడివిడిగా సలహాలివ్వటం అభిరుచుల పరీక్ష, ఉద్యోగాలుఇవ్వటం వగైరా అంశాలు ఉన్నవి.

.....

రస్సెల్ రాజీనామా

ప్రపంచశాంతి కౌన్సిల్ నుండి

లండన్, జులై 11

ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త మరియు శాంతియోధ బెర్ట్రాండ్ రస్సెల్ మాజీ హంగరీప్రధాని, ఆతనిముగ్గురు సహచరుల ఉరితీతకు ఆక్షేపణగా ప్రపంచ శాంతి కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామాఇచ్చారు. రస్సెల్ వయస్సు 86 సంవత్సరాలు.

పాకిస్తాన్‌లో జనరల్ ఎన్నికలు

తేదీల నిర్ణయం

కరాచీ, జులై 11

పాకిస్తాన్‌లో తొలిసారిగా జరుపదలచు జనరల్ ఎన్నికలకై తేదీలనిర్ణయించుటకుగాను పాక్ ప్రధానిమలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ ఈనెల 19వ తేదీన కరాచీలో వివిధ రాజకీయ పార్టీల సమావేశాన్ని జరుపుతున్నారు.

శ్రీ మాడపాటి ఎన్నికకు హర్షం

(స్వ. వి.)

గుంటూరు జులై 11

తెలంగాణా ఆంధ్రుల ప్రమత్తతను భిన్నదృక్పథములతో పారద్రోలి జాగ్రత్తావస్థకు మరలించిన వారును, గ్రంథాలయోద్యమంతో బాటు భాషాసేవ యొనర్చిన "పద్మభూషణ" ఆంధ్ర పితామహా శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఆంధ్ర ప్రదేశ్ ఎగువ శాసనసభకు తొలి అధ్యక్షులుగా ఎన్నిక కావడము తెలుగు జాతి అదృష్టమని భావిస్తూ నిన్నటి రోజున "శ్రీ సరస్వతీ గ్రంథాలయము"లో జరిగిన గుంటూరు శాలూకా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశంలో అభినందనములు తెలిపారు. సమావేశమునకు సంఘ అధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారు అధ్యక్షత వహించారు.

సమావేశమునకు శ్రీ యుతులు కె. వి. పున్నారావు, చుండూరి అప్పారావు, అబ్బరాజు దక్షిణా మూర్తి, అర్వపల్లి బ్రహ్మానందరావు మొదలగువారు హాజరయినారు.

భాషా వాదులుగను, గ్రంథాలయోద్ధరణకు పట్టుగొమ్మగాను, తెలుగు నాడుకు సుపరిచితులయిన శ్రీ కాళోజి నారాయణ రావుగారు ఎగువ శాసనసభకు సభ్యులుగా ఎన్నికయినందులకు హర్షము వెలిబుచ్చడమయినది.

గుంటూరులో కొంతకాలము "ఇండియన్ ఎక్సుప్రెస్" "ఆంధ్రా పత్రికలకు" ప్రత్యేక విలేఖరిగా పని చేసిన శ్రీ కె- వెంకట్రామ్‌గారి అకాలమరణమునకు గాఢసంతాపము వెలిబుచ్చుచూ, వారి పవిత్ర ఆత్మ శాంతి కెందుగాతయని కోరడమయినది.

గుంటూరు శాలూకా గ్రంథాలయ మహాసభను గుంటూరులో జరపించుటకు "శ్రీ సరస్వతీ గ్రంథాలయ" స్థాపకులు శ్రీ అర్వపల్లి బ్రహ్మానందరావు గారు ఆమోదము తెలిపినందులకు శ్రీ బ్రహ్మానందరావు గారిని అభినందించుచూ, మహాసభను ఆగస్టునెలలో జరిపించుటకు నిర్ణయించడమయినది.

పొన్నూరు, పెద్దకూరపాడు, పెద్దనందిపాడు గ్రామాలలో జిల్లా లోకల్ బ్రాంచి అధ్యక్షులవారిని శాఖా గ్రంథాలయములు నెలకొల్పమని కోరడమయినది.

గామాకు వైద్య చికిత్స

కరాచీ, జులై 11

ప్రఖ్యాత మల్లరుస్తుమె జమన్ గామాకు వైద్యచికిత్సకుగాను పాకిస్తాన్ విద్యామంత్రాంగం 2 వేల రూపాయలను మంజూరు చేసింది.

మాస్కో విశ్వవిద్యాలయంలో భారతీయ శాస్త్రజ్ఞుని ప్రసంగం

కొత్తఢిల్లీ, జులై 11

బొంబాయిలోని టాటా ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లో అధ్యాపకులైన డా॥ కె. చంద్రశేఖరన్ ఇటీవల మాస్కోవిశ్వవిద్యాలయపు మెకానిక్స్ గణిత శాస్త్ర విభాగంలో "జెటా-రీమాన్ ఫంక్షన్స్, డెరిచ్ లెట్ సీరిస్" అనే విషయమై ఉపన్యసించారు.

శాస్త్రవిజ్ఞాన పరిషత్తు సాంస్కృతిక మంత్రిత్వశాఖల ఆహ్వానంపై భారతీయ శాస్త్రజ్ఞుల బృందంతో డా॥ చంద్రశేఖరన్ సోవియటు దేశానికి వచ్చారు. విద్యార్థులకూ, పోస్టుగ్రాడ్యుయేట్లకూ ఉపన్యాసమివ్వవలసిందని మాస్కో విశ్వవిద్యాలయాధిపతి కోరికను ఆయన అంగీకరించారు.

విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధకులుకూడా యీ ఉపన్యాసాన్ని వినడానికి వచ్చారు.

తన ప్రసంగంలో డాక్టర్ చంద్రశేఖరన్, తన దర్శకత్వాన శాస్త్రజ్ఞులూ, విద్యార్థులూ పరిశోధించిన సమస్యలగూర్చి చెప్పి, ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులైన జి. పోలియా, ఎస్. మండెబ్రోయిట్, వి. ఓస్ట్రోవ్‌స్కీ తదితరుల పరిశోధనాకృషి ఆధారంమీద తానూ, తన సహోద్యోగులు ఏ ఏ సైద్ధాంతికాభిప్రాయాలకు వచ్చారో వివరాలు తెలియజేశారు. ఈ అభిప్రాయాలు గొప్ప సైద్ధాంతిక ప్రధాన్యం గల చాల గణితశాస్త్ర సమస్యల పరిష్కారానికి ఒకకొత్త ముందడుగని ఆయనన్నారు.

ప్రభుత్వానికిగలనామినేషన్ల అధికారం

పార్టీ ప్రాబల్యం కొరకు దుర్వినియోగం చేయబడుచున్నదని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుని విమర్శ

హైదరాబాద్, జులై 11

అన్ని ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కాలరాచి, ప్రభుత్వం తన నామినేషన్‌ల అధికారాన్ని పార్టీ ప్రాబల్యాన్ని హెచ్చించుకొనుటకు వినియోగించుకుంటున్నదని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు పి. సుందరయ్య నేడు ఆరోపించాడు.

పత్రికా ప్రతినిధులతో వీరుమాట్లాడుతూ యూనివర్సిటీలలిల్లుల ద్వారా మూడు విశ్వవిద్యాలయాల సెనేట్ మరియు సిండికేటులందు ప్రభుత్వము తన జోహుకుంల నింపదలుస్తున్నదని అన్నారు.

ఈమధ్య బ్లాక్ ప్రాంతాలలో ఏర్పరచబడిన పంచాయత్ సమితులందు ప్రతిపక్షాలను దృష్టిలోనికి తీసుకొనకుండా ప్రభుత్వం అంతా తమవారినే నింపివేసినదనీఉదాహరణకునల్లగొండ జిల్లాలోని భోనగిరి బ్లాకు పంచాయత్ సమితిని ప్రస్తావించారు. యిక్కడ ప్రజలు అసెంబ్లీకి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఎన్నుకున్నా ఈబ్లాకుపంచాయత్ సమితికి ప్రభుత్వం నామినేట్ చేసిన 55 మందిలో ఒక్కరూ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిలేరని అన్నారు. ఇట్టి పరిస్థితులలో పంచాయత్ సమితులు ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించి ప్రోత్తవాతావరణాన్ని సృష్టింపగలుగుతవని తలవడం కేవలం భ్రమ అని సూచించారు.

రాష్ట్ర ఎగువసభకు గవర్నర్ చేసిన నామినేషన్‌ల గూర్చి ఈపన్నెండులో ఏరొద్దో రాజ్యాంగంలో నిర్వచింపబడిన యోగ్యతలకు తగినట్టు ఉన్నాయనీ, నామినేటెడ్ సభ్యులు నుండి ఒకరిని డిప్యూటీ చైర్‌మన్‌గా ఎన్నుకొనడాన్నిబట్టి ఈతతంగం ఎట్టి విషవలయమో స్పష్టమవుతున్నదని శ్రీ సుందరయ్య అన్నారు.

క్రీడారంగానికి ప్రోత్సాహం

ప్రత్యేక సంఘంచే ప్రశ్నావళి జారీ

న్యూఢిల్లీ, జులై 11

అంతర్జాతీయ ఆటల పోటీలలో భారతీయ ఆటగాండ్రబృందం ఎక్కువ బహుమతులు సాధించలేకపోవడానికి గల కారణాలను విచారించే నిమిత్తం కేంద్ర విద్యామంత్రిచే నియమింపబడిన ప్రత్యేకసంఘం యిక్కడ సమావేశమయినది. పాటియాలా మహారాజు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశంలో ఆటగాండ్రకుప్రోత్సాహమిచ్చి క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు తీసుకోదగు చర్యలను గురించి ఈసంఘం చర్చలుజరిపింది. ఒకప్రశ్నావళిని జారీచేయాలని కూడా నిర్ణయించింది.

ఈ ప్రత్యేకసంఘపు తరువాతిసమావేశం న్యూఢిల్లీలో జులై 31, ఆగస్టు 1 వ తేదీలలో జరుగుతుంది.

ప్యారిసులో నేపాల్ రాజు దంపతులు

ప్యారిస్, జులై 11

నేపాల్ మహారాజా మహేంద్ర రాణి లక్ష్మీదేవి ప్యారిస్‌కు వచ్చారు. వీరు యిక్కడ ప్రేంచిఅధ్యక్షులు రేనే కోటి అతిథిగా ఉంటారు.

అధిక వర్షాలవల్ల పన్నెండు ఇండ్లు కూలిపడుట

రాజకోట ప్రాంతంలో నష్టాలు

రాజ్‌కోట్, జులై 11

గోహిల్‌వాడ్ జిల్లాలోని వల్లభిపూర్ బార్వాలా ప్రాంతాలలో అధికవర్షాలవల్ల డజను ఇండ్లు కూలిపోయినవి. వందలాది ఆండ్లు నష్టపడినవి. వల్లభిపూర్‌లో 22 అంగుళాల వర్షం కురిసినది. బార్వాలా 9 అంగుళాల వర్షం కురిసినది-

ఈ మధ్య పెక్కుచేలలో చల్లబడిన విత్తనాలు వందలాది ఎకరాలలో కొట్టుకొనిపోయినట్టు తెలుస్తున్నది. ఈవర్షాలవల్ల నష్టపడిన కుటుంబాలకుగాను ప్రభుత్వం వెయ్యి రూపాయలు మంజూరు చేసినది. భావనగర్‌లో గత

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఆదివారం, జూలై 13

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 భక్తిమకరంద్ (భ), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి కిలే), 8-45 లలిత గాత్రి సంగీతము (భ), 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ), 9-45 నేటి వినోద కార్యక్రమము (ఉర్దూ), 10-15 విరామసంగీతము (భ), 10-20 గీతావళి (భ), 10-30 కె వరలక్ష్మి, 11-00 శ్యామలా దేవి: హిందూస్థానీ గాత్రి సంగీతము, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30చిత్రజగత్ (భ); 1-00 మరాటీ లో కార్యక్రమము, 1-45 విరామ సంగీతము (భ), 1-50తె-వా, 2-00 శాస్త్రీయసంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 ఆటవిడుపు (మద్రాస్ నుండికిలే), 3-00వాతావరణసూచన.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 శ్యామలా దేవి: హిందూస్థానీ గాత్రసంగీతము, 8-30 ఢిల్లీనుండికిలే, 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి, 9-45 సుగమ సంగీతము (భ), 10-00 కె. వరలక్ష్మి, 10-30 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-భ) 7-00 తె-వా, 7-15 ఈమని శంకరశాస్త్రి: వీణ, 7-45సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 ఎ ఐ ఆర్ వాద్య బృందము, 1-30 శాస్త్రీయ సంగీత్ (భ), 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ-భ), 2-20 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము (మద్రాసు నుండికిలే) 3-00 వాతావరణసూచన.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-50 ఉభయకుశలోపరి, 7-40 సుగమ్ సంగీత్ (ఎ-భ), 8-00 డి. పార్వతి, 8-30 ఢిల్లీనుండికిలే, 8-45 శాస్త్రీయ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 సుగమ్ సంగీత్ (ఎ-భ), 9-30 రసమయి (హైద్రాబాద్ నుండి కిలే), 9-45 శాస్త్రీయ వాద్యసంగీతము (భ) తిరువళమిళై సోదరులు 10-00 డి. పార్వతి, 10-30 వాతావరణసూచన.

తెలంగాణ ప్రాంతీయ కమిటీ సమావేశాలు

అనధికార వార్తల్ని ప్రచురించరాదని అధ్యక్షుని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 10

తెలంగాణ ప్రాంతీయ కమిటీసమావేశంలో చర్చల్ని గురించి అనధికార వార్తలు కొన్ని పత్రికలలో ప్రకటించబడుతున్నవనీ కాని అట్టివార్తల ప్రచురణ కమిటీహక్కులకు భంగకరమనీ అధ్యక్షుడు శ్రీఅచ్యుతారెడ్డి విలేఖరులకు చెప్పారు.

అసెంబ్లీకమిటీలవలె ప్రాంతీయ కమిటీ చర్చలు అంతరంగికమైనవనీ, అందువలన కార్యదర్శి సమావేశానంతరం అధికార ప్రకటనను విడుదల చేస్తారనీ ఆయనన్నారు. (ఎ ఎన్.ఎస్.)

.....

పాకిస్తానీయులు ముగ్గురి అరెస్టు

సరిహద్దునుదాటి వస్తున్న సమయంలో

భుజ్ (కచ్), జులై 10

కచ్ సరిహద్దు గ్రామంలో తిరుగుతున్న ముగ్గురు పాకిస్తానీయులను భారత సరిహద్దు పోలీసులు నిన్న అరెస్టు చేశారు. వారికి ముందు పోలీసులు హెచ్చరిక చేసినా వారు వినలేదు. వారు సరిహద్దుదాట ప్రయత్నించారు.

ఆంధ్ర మహిళలకు విజ్ఞప్తి

భారతీయ గ్రామీణ మహిళా సంఘ ప్రథమ మహాసభ సందర్భంగా

విజయవాడ, జులై 10

ఈనెల 13, 14 తేదీలలో ఇక్కడ జరుగనున్న భారతీయ గ్రామీణమహిళాసంఘ ప్రథమ మహాసభ సందర్భముగా ఈ దిగువ విజ్ఞప్తి చేయబడినది:

మనం స్వాతంత్ర్యం సంపాదించుకొని 10 సంవత్సరాలుమాత్రమైనది. వందలసంవత్సరాలుగా బానిసత్వంలో మునిగిపోయిన మనం, స్వేచ్ఛావాయువును పీల్చగలుగుచున్నాము. జాతీయ ప్రభుత్వ పరిపాలన ఫలితంగా ఈ కొద్ది కాలంలో మనదేశం ఆర్థికంగా, సాంఘికంగా ఎంత అభివృద్ధి పొందుచున్నదో మన కందరికీ విశదమే. అంతర్జాతీయ రంగంలో స్వతంత్ర భారత దేశపు గౌరవ ప్రతిష్ఠలు ఉన్నతదశనందుకొన్నవి. ప్రపంచశాంతి, ఐక్యత సామరస్యాలకు మనప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రపంచప్రజలందరు కృతజ్ఞతను తెలుపుతున్నారు.

కాని మనదేశంలో ఎటు చూచినా ఆహార కొరత, అవిద్య, పేదరికం, అనారోగ్యం, అంటువ్యాధులు కనిపిస్తున్నవి వీటినిరూపుమాపినప్పుడే మన స్వాతంత్ర్యానికీ, ప్రజాప్రభుత్వానికి ఒక విలువ ఏర్పడుతుంది. ఈ పది సంవత్సరాలలో మనఅభివృద్ధి యింతకంటె అనేకరెట్లు ఎక్కువగా ఉండవలసింది. మనం యింత మందకొడిగా పురోగమించడానికి కారణం స్త్రీలు వెనుకబడి ఉండటమే! సంఖ్యను బట్టి చూసిన ప్రజానీకంలో సగంకన్నా ఎక్కువగా నున్న మహిళలు ముందుకు నడవకపోతే, ఆ సమాజం సర్వతోముఖంగా అభ్యుదయమొందడానికిసాధ్యపడదు, అంతేకాదు ప్రజాశ్రేయస్సుకుమూలం స్త్రీలఔన్నత్యమే! విజ్ఞానం, సంస్కృతి ఆరోగ్యం పెంపొందినప్పుడే, ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో సమబాధ్యతలను సక్రమంగా నిర్వహించగలరు. అప్పుడే దేశం ముందంజవేయటానికి అవకాశం ఉంది.

స్త్రీలు మహిళా సంఘాల ద్వారా ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకొని, దేశభక్తిమానికీ, పురోభివృద్ధికీ కృషి చేయగలుగుతారు.

పట్టణ స్త్రీలకంటే గ్రామీణ స్త్రీలు అధికసంఖ్యలో ఉన్నారు. కానిచాలా రెట్లు వెనుకబడి యున్నారు. పట్టణ స్త్రీలు సంఘాలు నిర్మించుకొని సాంఘిక రాజకీయ రంగాలలో పనిచేయడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. కాని గ్రామీణ స్త్రీలకు అట్టి అవకాశాలు చాలా తక్కువ. దీనినిగమనించి గ్రామీణ మహిళలను సమైక్య పరచి, కార్యోన్ముఖులను జేసి, వారి సమస్యలను వారే పరిష్కరించుకొన గలుగుశక్తి సామర్థ్యములను కలిగించుటకు, ఈ భారత గ్రామీణ మహిళా సంఘం యేర్పడినది. దీనికి అధ్యక్షురాలు మన దేశాధ్యక్షులు డాక్టరు రాజేంద్ర ప్రసాదు సతీమణి, శ్రీమతి రాజబన్సీ దేవిగారు. దీని కార్యనిర్వాహక సంఘ సభ్యుల పేర్లు క్రింద వివరింపబడియున్నవి.

ఈసంఘము యొక్క ప్రథమఅఖిల భారత మహాసభ ఆంధ్ర ప్రదేశములో విజయవాడలో జూలై నెల 13, 14 తేదీలలో జరుపబడును. ఈ మహాసభకు శ్రీమతి రాజబన్సీదేవి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి లలితాసచార్ (ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు సతీమణి) ప్రారంభోపన్యాసం చేస్తారు. శ్రీమతులు లక్ష్మీమీనన్ (యూనియన్ డిప్యూటీ మంత్రి), కుట్టిమాలు మీనన్, డాక్టరు సుశీలా నయ్యరు యం. పి; డాక్టరు కృష్ణా బాయి నింబ్‌కరు మొదలగు మహిళామణులు సభా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఇటువంటి మహా సభ ఆంధ్ర ప్రదేశంలో జరపడం మన ఆంధ్ర మహిళలకు ఒక సదవకాశము. ఈమహాసభను జయప్రదంగా కొనసాగించడానికి తోడ్పడి మన గౌరవ ప్రతిష్ఠలనూ, ఔన్నత్యాన్ని నిరూపించుకొనవలసిన గురుతర బాధ్యత తోటి ఆంధ్ర మహిళల అందరిమీదనున్నది. దీనినుద్దేశించి క్రింద కనబరచినఅధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులతోకూడుకున్న ఆహ్వాన సంఘము ఏర్పడినది.

మీరందరు మీప్రాంతములలోనున్న సంఘములనుండి మహాసభకు ప్రతినిధులనుపంపి- సంఘములులేని ప్రతిగ్రామములోను సంఘము నిర్మించుకొని, ఈ మహాసభకు ప్రతినిధులనుపంపి; మహాసభను జయప్రదంగాకొనసాగించుటకు శక్తివంచన లేకుండా విరాళములు పంపి, ఈవిజ్ఞప్తిని గౌరవించి, ఈమహాసభను జయప్రదంగా నడిపించుటకు తోడ్పడవలసినదిగా మా తోడి సోదరీమణు లందరినీ కోరుచున్నాము.

సముద్ర గర్భంలో ఎంతో లోతున జీవరాసి

మాస్కో, జులై 11

ప్రపంచసముద్రాలలో అతిలోతైన ప్రదేశమైన మేరియానస్ అఖాతంలో జీవరాసి లేదనుకోవడం పొరబాటని ప్రఖ్యాత సోవియట్ జీవశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ జెనియామిన్ తెలియజేశాడు సోవియట్ శాస్త్రజ్ఞులు తొలిసారిగా పసిఫిక్ సముద్రంలో సుమారు 34810 అడుగుల లోతున సముద్రపు పురుగులు తదితర జీవరాసిని కనుగొనడంతో యీవిషయం ధ్రువపడింది.

పసిఫిక్ సముద్రంలో అతిలోతు ప్రదేశాలలో సముద్రపు జంతువులు కూడా పట్టుబడ్డాయి.

వృక్ష పరిశోధనకు కొత్త పద్ధతి

ఎత్తయి నచెట్లగూర్చి పరిశోధనలు సాగించేవారికి లియొనిడ్ ప్రావ్దిన్ అనే మాస్కో శాస్త్రవేత్త ఒక కొత్త పద్ధతి సూచించారు. చెట్లు పెరగడానికి చాలా కాలం పడుతుంది; కాబట్టి శాస్త్రజ్ఞులు తమ పరిశోధనా ఫలితాలు గమనించడానికి చాల సంవత్సరాలు వేచివుండాలి. ఒకచెట్టు రకాన్ని సృష్టించడానికిగాని వృద్ధి చెయ్యడానికిగాని ఒక జీవితకాలం చాలదు. అంతేకాకుండా పూవులుండే చెట్టుపైభాగం చాల ఎత్తునుంటుంది, పరిశోధనలకు యిబ్బందిగా వుంటుంది.

పూర్తిగా పెరిగిన చెట్టు నుండి ఒక కొమ్మ తీసుకుని అదేరకం యింకొక చెట్టుకు అంటుకట్టాలని ఆయనసూచించాడు. ఈ కొమ్మకు రెండు మూడేళ్ళలో పూవులు, కాయలూకాస్తాయి. ఆవిధంగా శాస్త్రజ్ఞులు వాటిపై పరిశోధనలు సాగించవచ్చును.

దక్షిణార్ధ గోళంలో నక్షత్రాలు

సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు దక్షిణార్ధగోళంలో నక్షత్రాల పరిశీలనకు ఒక పరిశోధనా బృందాన్ని పంపనున్నది. ఈపరిశీలనల ఫలితంగా "నక్షత్రాల జాబితా" తయారు జేయబడుతుంది. నక్షత్రాల స్థానం, చలనాలగూర్చి నవివరాలీ జాబితాలో వుంటాయి: యీ వివరాలు శాస్త్రజ్ఞులకు ఎంతో అవసరం. ఇప్పటివరకూ నక్షత్రాల చలనాలను నిర్ణయించడం ప్రధానంగా ఉత్తరార్ధ గోళంలో జరిగిన పరిశీలనలపై ఆధారపడివుంది.

ఇల్లెందు తాలూకాలో 18 తుపాకుల స్వాధీనం

ఇల్లెందు, జులై 11

ఈ తాలూకాలోని లచ్చగూడెం, నిజాంపేట, ముకుందాపురం, ఒంటిగుడిసె, చానియాలపాడు అను యీ అయిదు గ్రామాలలో లైసెన్సులులేని పదమూడు తుపాకులు ప్రజల నుండి స్థానిక పోలీసులు స్వాధీనపరుచుకోవటము జరిగినది. తుపాకులు అక్రమముగా ఉంచుకొని వేటకు ఉపయోగించబడుతున్నట్లు తెలుస్తున్నది.

యీ తాలూకాలోని అనేకగ్రామములలో అనేకముగా తుపాకులు ప్రజలవద్ద ఉన్నట్లు సమయానుకూలముగా వాటిని ఉపయోగించుచున్నట్లు తెలుస్తున్నది. (మావి)

లఘుపరిచయం:-

రాష్ట్ర ఎగువసభ అధ్యక్ష ఉపాధ్యక్షులు

హైద్రాబాద్, జులై 11

ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్నికయిన ఆంధ్రవిశారదమహా శ్రీ మాడపాటి హనుమంతరావుగారు 1885 సంవత్సరం జనవరి22వతేదీన కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పొక్కుమారు గ్రామంలో ఒక బీదకుటుంబంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థులయిన అనంతరం ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తాగా మరి అనువాదకులుగాను పనిచేసి తర్వాత లీడర్ వృత్తిని అవలంబించారు. చిన్నతనము నుండియే సాంఘిక సాహిత్య సేవా రంగాలలో నాయక పాత్ర వహించి అనేక విధాలుగా తెలంగాణా ప్రజలఅభివృద్ధికి పాటుపడ్డారు. హైద్రాబాదులోని శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయానికి అనేక సంవత్సరాలు కార్యదర్శిగా పని చేశారు. మహిళా విద్యాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడ్డారు. హైద్రాబాదులో దినదిన వర్ధమాన మవుతున్నగరల్స్ హైస్కూలుస్థాపకులలో వారు ప్రధానులు. తెలుగులో వారు చేసిన రచనలలో ముఖ్యంగా పేర్కొనదగినవి "మల్లికా గుచ్ఛము, మాల్తీ గుచ్ఛము, ఋతుశతకాలపు హిందూద్వర్యులు, తెలంగాణా ఆంధ్రోదయము" మొదలగునవి. అనేక ప్రజోద్యమాలతో వారికిగల సన్నిహిత సంబంధము తెలంగాణా ప్రజలకు వారు చేసిన అపారమైన సేవవల్ల, ఆంధ్ర పితామహా" బిరుదుతో ప్రజలు వారిని సత్కరించారు. తరువాత వారికి "పద్మభూషణ్" బిరుదప్రదాన గౌరవంకూడా లభించింది. హైద్రాబాదు నగరానికి మేయర్‌గా కూడా వారు పనిచేశారు.

ఉపాధ్యక్షులు

ఆంధ్ర ప్రదేశ్ ఎగువసభ ఉపాధ్యక్షులు శ్రీ జి.సుబ్బరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లా ఉప్పల పాలెంలో 1920జులై 1వతేదీన జన్మించారు. విద్యాభ్యాసం ఉన్నతస్థాయిలో చేశారు. కాశీ హిందూ విశ్వవిద్యాలయంనుండి బి. ఎస్. సి. పట్టము పొందిన అనంతరము వారు అమెరికావెళ్ళి 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పాత్రశాస్త్రంలో ఎం. ఎస్. పట్టము సాధించారు. ఫార్మ్యూటికల్ విద్యకు సంబంధించిన అమెరికన్ సంస్థలో వారు గౌరవ సభ్యులు. యునైటెడ్ స్టేట్సులో విద్యాభ్యాసం పూర్తిచేసి వివిధ వైద్య కేంద్రాలలో ఔషధాలు తయారు చేసే పద్ధతులను పరిశీలించుటకై ఆరునెలలపాటు వారు ప్రపంచ పర్యటన గావించారు. తిరిగి స్వదేశానికి వచ్చి 1950లో విజయవాడలో సౌత్ ఇండియన్ రీసెర్చిఇన్‌స్టిట్యూటు ఫర్ మెడిసిన్స్ అనే సంస్థను స్థాపించారు. దాని మేనేజింగ్ డైరెక్టర్ పదవి నిర్వహిస్తున్నారు.

విద్యార్థిదశలో క్రీడలయందు వారికి ఆసక్తి మెండుగా ఉంటేది. కొన్నాళ్ళు కాశీ విశ్వ విద్యాలయంలో స్విమ్మింగ్ అండ్ బోటింగు క్లబ్బులో కెప్టెన్‌గా పనిచేశారు. వారికి యీత బాగావచ్చు. విజయవాడలోని సివిలియన్ రైఫిల్ శిక్షణ కేంద్రానికి కార్యదర్శిగా వ్యవహరించారు.

తుపాకి గురిపెట్టి ప్రేల్చుటలో సిద్ధహస్తులు. వారికి అనేక బహుమతులు కూడా వచ్చినవి.

శ్రీ సుబ్బరాజుగారు సాంఘిక సేవా కార్యకర్త లోకోపకార స్వభావము కలవారు. వారు రోటరీ క్లబ్ సభ్యులుకూడా.

పాటియాలా జిల్లా కాంగ్రెస్ ఎన్నికలవాయిదా

కోర్టునుండి ఇంజక్షన్ ఆర్డరు

అంబాలా, జులై 11

పాటియాలా జిల్లా కాంగ్రెస్ ఎన్నికల వాయిదా వేయించుటకు స్థానిక కోర్టుకు ఈ కేసు తీసుకొని పోవలసి వచ్చినది.

ఒక సబ్ డివిజన్ లో ఎన్నికలు పూర్తి కానందున ఈ ఎన్నికలు జరుపరాదని పిటిషన్ పెట్టుకోగా సబ్ జడ్జి సర్దార్ గురుచరణసింగ్ తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డరును ఇచ్చారు.

యాకుట్ భాషలో భారతీయ కథానికా సంపుటి

యాకుట్స్క్, జులై 11

భారతీయ రచయిత కథానికా సంపుటి తొలిసారిగా యాకుట్ భాషలో ప్రచురించబడింది. ఇందులో కృష్ణచందర్, కె. ఎ. అబ్బాస్, ఎ. భట్టాచార్య, ముల్క్ రాజ్ ఆనంద్ తదితరులకథానికలున్నాయి. ఈశాన్య సైబీరియాలోని యాకుట్స్క్ స్వపరిపాలక రిపబ్లిక్ ప్రజలభాషయాకుట్. (టాస్)

కార్మిక వార్తలు

హైద్రాబాద్, జులై 11

1958 ఏప్రిల్ నెలలో ఒక సమ్మె జరిగింది. 170మంది కార్మికులు పాల్గొనగా, 935 మంది మనుష్యులు ఒక రోజున చేయవని నష్టం జరిగింది. అంతకు ముందు నెలలో జరిగిన 9 సమ్మెలలో 1671 మంది కార్మికులు పాల్గొనగా 10,430 మంది మనుష్యులు ఒక రోజున చేయగలుగువని నష్టమైంది.

ఏప్రిల్ నెలలో 145 ప్రమాదాలు జరిగినట్లు నివేదికలందినవి. వీటిలో ఒకటి మరణ కారకము, 144 చిన్నవి. గత నెలలో 211ప్రమాదాలు జరుగగా వాటిలో 2 మరణ కారకములు, 12 తీవ్రమైనవి, 197 చిన్నవి మే నెలలో వివిధ కార్మిక చట్టాల నిబంధనల క్రింద ఇనస్పెక్టర్లు 475 యూనిట్లను తనిఖీ చేశారు. ఈనెలలో 17యూనిట్ల వారికి శిక్షలు పడినవి. ఈ నెలలో మొత్తంమీద కార్మిక రంగంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది.

ఏప్రిల్ నెలలో కార్మికశాఖ అధికారులకు 105 ఫిర్యాదులు చేరినవి. అంతకుముందు నెలలో సంఖ్య 62. మే నెలలో యిన్‌డోర్, అవుట్ డోర్ రేడులలో పాల్గొన్న కార్మికుల గరిష్ఠ సంఖ్య 140. అజమాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రంలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో వయోజన విద్యా తరగతులు యీనెలలోకూడా కొనసాగినవి. యివికాక కొన్నిముఖ్య పారిశ్రామిక సంస్థలవారు ప్రాంతీయ భాషలలో తరగతులు నిర్వహిస్తున్నారు. వాటికికూడా తగినంత సంఖ్యలో కార్మికులు హాజరవుతున్నారు.

శ్రీ మహాకాళి జాతర

హైద్రాబాద్, జులై 11

స్వస్తి శ్రీ విళంబి సం॥ ఆషాఢ బ॥ 8 శుక్రవారం సరియగు 4 వ జులై 1958 నుండి ఆషాఢ బ॥ 13 సోమవారం సరియగు 14 వ జులై వరకు ప్రతి సంవత్సరమువలెనే లాల్‌దర్వాజావద్ద శ్రీ మహాకాళి ఉత్సవములు జరుగుచున్నవి.

ఈ సందర్భంలో, విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, లౌకిక విజ్ఞాన, జాతీయ గీత పఠన పోటీలును, సర్వులకు వివిధ ఆటల పోటీలును, స్త్రీలకు చరఖా మొదలగు పోటీలును ఏర్పాటు చేయబడినవి.

ప్రతి దినము పూజ, సప్తశతి పారాయణము, హవనము శ్రీ ఆర్. శివశంకర్ శక్తి ఉపాసకులచే జరుపబడుచున్నది.

12-7-58 శనివారం సా॥ 7 గంటలకు తొట్టెల ఊరేగింపు రా॥ 9 గంలనుండి 6 గంటలవరకు చండీ హోమబలి, నగర కీర్తన. 13-7-58 ఆదివారం ఉ॥ 7 గంటలనుండి బోనాలు రా॥ 9 గంటలకు శ్రీ సృష్టి నర్సింహాచారిగారిచే హరికథ.

14-7-58 సోమవారం ఉ॥ పూజ, మ॥ 8 గంటలకు పోతరాజు స్వాగతము, సా॥ 4గం. లకు బహుమాన ప్రదానము శ్రీ మొహిదీనవాజ్ జంగ్ [సహకారమంత్రి]చే. అధ్యక్షులు; శ్రీ జె. వి. నర్సింగరావు. సా॥ 5 గం॥ లకు ఘటము తొట్టెల ఏనుగ పై ఉరేగింపుతో నాగుల చింత, గౌలీపురం మీదుగా కేశవగిరికి వెళ్లుట.

ప్రభుత్వ జూనియర్ బేసిక్ పాఠశాల నందిగామ

సంగారెడ్డి, జులై 11

ఈనెల 1 వ తేదీ మంగళవారము పంచాయతీసమితి దినము జరపబడెను పాఠశాల బాలురు మరియు గ్రామ సోదరులలో 7 గం. నుండి 8న్నర గం వరకు ఊరేగింపు చేయబడెను. యిట్టి కార్యములో శ్రీ చిత్తారయ్య గుప్త, శ్రీ అంతిరెడ్డిగారు శ్రీ వెల్మా నారాయణరెడ్డిగారు, శ్రీ లక్ష్మణ్ రావుగారు, శ్రీ వెంకటేశం గుప్తగారు ఆటలపోటీలలో గెలిచిన బాలురకు బహుమానము కొరకై ధన సహాయం చేసిరి. శ్రీ హరికిషన్ రావుగారి అధ్యక్షతన కార్యక్రమము ప్రారంభమయినది. శ్రీ యం.జి యం. అన్సారి, ప్రధా. గారు పంచాయతీసమితి విషయముపై ఉపన్యసించిన తర్వాతబాలురకు ఫలహారము పంచబడెను.

సాయంత్రము 2 గంటల నుంచి 5 గంటలవరకు ఆటలపోటీలు జరుపబడి అందులో గెలిచినవిద్యార్థులకు బహుమతులు పంచబడెను.

8 వ మహత్తర వారము.

నేడే చూడండి

శ్రీరాజరాజేశ్వరీ పిక్చర్స్ వారి మహత్తర పౌరాణిక చిత్రం

శ్రీ కృష్ణమాయ

(నారద సంవాదం)

నాగేశ్వరరావు, రఘురామయ్య, పి.వి. సుబ్బారావు, జమున, శ్యామల, శారద, సూర్యకళ, సూర్యకాంతం, వల్లం నరసింహారావు

రీగల్ - హైదరాబాదు

నేడు 3 ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥

(Trupix) ఛాయా క్రియేషన్స్.

నేటిరాత్రి నేటిరాత్రి

ఎ. ఎల్. యస్. ప్రొడక్షన్స్:

* అంబికాపతి *

(తెలుగు కామెంట్రీతో)

(తెలుగు)

తా॥ భానుమతి, రాజసులోచన, వి. నాగయ్య, శివాజీగణేశన్, బుష్పేంద్రమణి, టి. ఎ. మధురం, ఎమ్. కె. రాధ.

అలంకార్ - సికింద్రాబాద్.

(Trupix) కర్ణాటక ఫిలిమ్స్ రిలీజ్.

6 వ సంయుక్త వారము

వినోద ప్రొడక్షన్సు వారి

* మహాదేవి *

సాగర్ & చి

హైద్రాబాద్. సికింద్రా

నేడు 3ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

మరియు

మార్కండేయ- రామాటాకీస్

వరంగల్. కొత్తగూడెం.

త్వరలో: రాధాకృష్ణ - మహబూబ్ నగర్

Cima పూర్ణా రిలీజ్.

4 వ సంయుక్త వారము

ప్రతిభాచిత్రం

దొంగలున్నారు - జాగ్రత్త

నటవర్గము :- * జగ్గయ్య, * జి. వరలక్ష్మి, * గిరిజ, * హేమలత, * గుమ్మడి, * చదలవాడ, * సీతారామ్, * రాజనాల, * రమణారెడ్డి, * సి. యస్. ఆర్, * బాలకృష్ణ, * శివరావు.

కమల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 అటలు: 3-0, 6-0 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్.

(CIMA) పూర్ణా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు,

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్ ఖోస్లా, నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్.

(గెస్టారిస్టు)

ప్రభాత్ - హైద్రాబాద్. & అజంతా - సికింద్రాబాద్.

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 సోమవారమునుండి గురువారము వరకు 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు

నేడు, రేపు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix)

నాగార్జునసాగర్ డామ్ ప్రేక్షకులకు సలహాలు

నాగార్జునసాగర్ డామ్‌ను దర్శించు ప్రేక్షకులు 10 రోజులు ముందు దిగువ వివరములు చూపుచు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పి. ఒ. విజయపురి వారుకు తెలియపరచేయెడల ప్రేక్షకులకు అవసరమయిన వసతి ఏర్పాటు చేయబడును.

(1) దర్శించువారి పేరు/ పార్టి.
(2) డామ్ ప్రదేశమునకు చేరుతేది, సమయము.
(3) డామ్ వద్ద ఉండేకాలము.
(4) ముందుగా బయలుదేరు తేది & సమయము.

డామ్ ప్రదేశమునందు ఆదివారములు మరియు పబ్లిక్ సెలవురోజులలో నిర్మాణాత్మకమైన పని జరుగదని ప్రేక్షకులు గమనించ కోరుచున్నాము.

$4\frac{1}{4}$ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1970
జారీచేయబడు ధర నూటికిరు. 99.50

1958 జూలై 15 తేదీన ప్రారంభం

చందాలు సుమారు రు. 5 కోట్లు వసూలైన వెంటనే ఋణం తీసుకోవడం ఆపివేయబడుతుంది. ఏ సందర్భంలో కూడా 1958 జూలై 19 తేదీన వ్యాపారం కట్టివేసిన తరువాత ఋణము తీసుకోబడదు.

ఈ ఋణానికి దరఖాస్తులు :-

ఎ. బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరుల లోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను.

బి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖల లోను, హైదరాబాదు స్టేటు బ్యాంకు యొక్క శాఖలు. ట్రెజరీ పే ఆఫీసులలోను.

సి. ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాశాఖలు గానీ, హైదరాబాదు స్టేటు బ్యాంకు యొక్క శాఖలు గానీ ట్రెజరీ పే ఆఫీసు గానీ ఈ లేనిచోట్లలో ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీల లోను తీసుకోబడుతాయి.

పూర్తి వివరములకు పైన పేర్కొనబడిన ఏ ఆఫీసుల నుండి అయినా తెలుసుకోవచ్చును.

ప్రకటన

వరంగల్ సెంట్రల్ వేర్ హౌస్ అధికారి వేర 54 బస్తాల గొట్టెల ధాన్యము అనగా 108 మణుగుల కు వేర్ హౌస్ రసీదు నెం. 42 తే. 17-5-58 న ఇవ్వబడి నట్టిది పోయినట్లు శ్రీ అండాశం కిష్టయ్య మర్చంట్ వరంగల్ వారు తెలియజేసి యున్నారు. కావున పైన పేర్కొనబడిన రసీదు ఎవరి వద్దనయిన ఏవిధముగా నైన ఉన్నయెడల ప్రకటన తేదీ నుండి 8 రోజులలోపున దిగువ వారికి అందజేయవలెనని ఇందుమూలమున తెలియజేయడ మైనది. తరువాత ఎట్టి క్లెయిములు అంగీకరించక, దరఖాస్తుదారునకు డూప్లికేట్ రసీదు ఇవ్వబడును.

ఇట్లు
(ఎల్. విశ్వనాథం)
వేర్ హౌస్ అధికారి.

వివిధ స్కీముల నిర్వహణలో స్త్రీ పురుషుల అవసరాలు

ప్లానింగ్ కమిషన్ పరిశీలన

హైదరాబాద్, జులై 11

జాతీయ మహిళా విద్యాకమిటీ ఛైర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, వివిధ పనులకు వలసిన నిపుణుల అవసరాన్ని అంచనావేయుటకు ప్లానింగ్ కమిషన్ నియమించిన శుక్ల్యంకర్ కమిటీ పురుషులను గూర్చి ఆలోచించినదే కాని మహిళల శక్తిని ఎంతవరకు ఉపయోగించుకొనవచ్చునో విచారించిన పాపానపోలేదు అని ఇక్కడ వివరించారు. విద్య ఆరోగ్యం నర్సింగ్ మున్నగు స్కీములందు మహిళల అవసరం చాలా ఉండగలదని అన్నారు.

ప్లానింగ్ కమిషన్ తర్వాత ఈ అంశాన్ని గమనించి మహిళలశక్తి వినియోగానికి ఒకవర్కింగ్ గ్రూపును నియమించినదని తెలిపారు వీరు.

డొంగ కరెన్సీ నోట్ల ప్రెస్ పట్టుబడి

కృష్ణనగర్, జూలై 10

డొంగ కరెన్సీ నోట్ల ముద్రణ ప్రెస్ ఒకటి నేడు కృష్ణనగర్‌లోని సాంఘా కాండికేట్ కాలనీలో పట్టుబడింది.

గుంటూరు పట్టణ మునిసిపల్ కౌన్సిల్

సమావేశ వివరాలు

(స్వ. వి.)

గుంటూరు, జులై 11

పట్టణ మునిసిపల్ కౌన్సిల్ వారు గుంటూరునకు రెండుమైళ్ల దూరంలో ఉన్న బుడంపాడు అనే గ్రామానికి మంచినీటిని సప్లయి చేయాలని నిర్ణయించారు. ఇంతకాలంగా గుంటూరులో సమగ్ర నీటి సరఫరా పథకము అమలు కానందువలన, బుడంపాడు గ్రామానికి మంచినీటి పథకాన్ని విస్తృతం చేయటానికి అవకాశం లభ్యం కాలేదు. కాని, ప్రస్తుతం సమగ్ర నీటి సరఫరాపథకం అమలునకు వచ్చినందువలన బుడంపాడు గ్రామానికి మంచినీటిని సప్లయి చేయటానికి నేడు అవకాశం కలిగింది. తదనుగుణంగానే మునిసిపాలిటీ తీర్మానించటంజర్గింది.

అసలు బుడంపాడు గ్రామస్తులు 1954 లో నే ప్రభుత్వపుటుత్తరువుల ప్రకారం గుంటూరునుండి మంచినీటి సప్లయిని పొందటానికి రు. 1000/- ప్రభుత్వానికి అందజేశారు. కాని ఆ నాడు ప్రయోగాత్మక నీటి సరఫరా పథకం మాత్రమే అమలులో ఉన్నందున వారు మంచినీటిని పొందలేక పోయారు. ఆనాటి ఆశలు ఈనాడు ఫలించినందులకు ఆ గ్రామీణులు సంతసిస్తున్నారు- వచ్చే వేసవినాటికి వారికి మంచినీళ్ళు సరఫరా కాగలవని ఊహింపబడుచున్నది.

నగరంలోని ఇండ్లకు గృహస్తులు నీటి కొళాయిలను ఏర్పాటు చేసికోగలందులకై మునిసిపాలిటీకి చెల్లించవలసిన విరాళమును రు. 250/- నుంచి రు. 100/-కు తగ్గించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ గుంటూరు మునిసిపాలిటీ ఇదివరలో తీర్మానం చేసింది. దానికి సంబంధించిన సమాధానం ఈనాటివరకు రాని కారణంగా, ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరుపటానికై ఒకరాయబార వర్గాన్ని హైదరాబాదునకు పంపటానికై మరో తీర్మానం గావించబడినది.

ఓరియంటల్ హైస్కూలు నిర్వహణ తమకు కష్టతరంగా ఉన్నదనీ, గాన దానిని గుంటూరు మునిసిపాల్టీ నిర్వహించగలదా అని ఓరియంటల్ హైస్కూలుకార్యదర్శి వ్రాసినలేఖను గూర్చి చర్చించి, దానికి సంబంధించిన నివేదిక నొకదానిని తయారుచేసి పంపవలసిందిగా పురపాలక సంఘ విద్యా ఉపసంఘాన్ని కోరుతూ పురపాలక సంఘంవారు తీర్మానించారు—

నగరంలో కిండర్ గార్టెన్ పాఠశాలలను కొన్ని నెలకొల్పవలసిందిగా కోరుతూ కుమారి కె. లీలావతి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. చర్చానంతరం కొన్ని కిండర్ గార్టెన్ పాఠశాలలను నగరంలో ఏర్పాటు చేయటానికి తీర్మానించటం జరిగింది

గుంటూరులో మునిసిపాలిటీవారు విద్యాపన్నును వసూలుచేస్తున్నా ప్రాథమిక పాఠశాలలను కొన్నింటిని నిర్వహిస్తున్నారు తప్పితే మాధ్యమికపాఠశాలలను అసలు నిర్వహించటంలేదని, ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో ఫస్టుఫారం పరీక్షలో నెగ్గిన విద్యార్థులకు ప్రవేశసౌకర్యం అనేక మందికిలభించకుండా ఉన్న పరిస్థితులలో మునిసిపాలిటీవారు తమ అధీనం క్రింద గల ప్రాథమికపాఠశాలల్లో రెండింటినైనా మాధ్యమిక పాఠశాలలుగా మార్చటం అవసరమని మునిసిపల్ కౌన్సిలరు శ్రీ బె- జోషి అన్నారు. అనంతరం అలా రెండు ప్రాథమిక పాఠశాలల్లో మాధ్యమిక తరగతులు ఏర్పాటుచేయటానికి వీలౌతుందేమో పరిశీలించి, అందుకు సంబంధించిన వివరాలతో ఒక నివేదికను తయారుచేసి, విద్యాధికారుల దగ్గరనుంచి అలా తరగతులను ఏర్పాటు చేయటానికిగాను తగిన అనుమతిని పొందవలసిందిగా మునిసిపల్ కౌన్సిలు కమిషనరుగారిని కోరింది

ఇంకనూ అనేక అంశాలను చర్చించటం జరిగింది—

ఘటాంతర శవం

నెల్లూరు సమీపంలో కనుగొనబడుట

నెల్లూరు, జులై 10

నెల్లూరు సమీపంలో పెన్నార్ నది వద్ద రెండున్నర సంవత్సరాల పిల్లవాని కాళ్లు, చేతులు నరుకబడిన ఒక మొండెము కుండలోపెట్టి పాతిపెట్టబడగా కనుగొనబడినది. పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

మహావ్యాధి నిర్మూలనకు మహా యుద్ధం

ఇండియాలో మలేరియా నిర్మూలనకు జరుగుతున్న కార్యక్రమ వివరాలు

ఇండియాలో ఇది చిరకాలంనుంచి ఉన్న వ్యాధి క్రీస్తు పూర్వం 1500 సంవత్సరాల నాటిదని భావించబడుతున్న అథర్వణ వేదంలో 'ఒక్కొక్క ఋతువులో వచ్చే జ్వరాలు' అని ఈ వ్యాధి వర్ణించబడింది. ఇండియాలో ప్రజలు సాంఘికంగా పొగవేసుకొంటూ ఉంటారనీ, దోమతెరలు ఉపయోగిస్తూ ఉంటారనీ 13 వ శతాబ్దంలో మార్కోపోలో వ్రాశాడు.

నిజానికి, మలేరియా వ్యాధికి ఒక రకం దోమ (అనోఫిన్స్) కారణమని కనిపెట్టబడింది కూడా ఈ దేశంలోనే- 1897 లో డాక్టరు రోనాల్డు రాస్ అనే ఆయన నికింద్రాబాద్ (ఆంధ్రదేశ్) లో ఈ విషయాన్ని పరిశోధించాడు. ప్రపంచమంతటా అనేక మంది ప్రాణాలను కాపాడి, వారు ఆరోగ్యవంతులై వస్తువులను అధికంగా ఉత్పత్తి చేయడానికి సహాయపడిన పరిశోధన ఇది.

ప్రపంచంలో అధిక సంఖ్యాకులను పీడిస్తున్న ఒకే ఒక వ్యాధి మలేరియా అని చెప్పాలి. ప్రపంచమంతటా సాలీనా 20,00,00,000 మంది ప్రజలు మలేరియా వ్యాధికి గురిఅవుతున్నారని అంచనావేశారు. వీరిలో ప్రతి సంవత్సరం 20 లక్షల మంది మరణిస్తున్నారు.

ఇండియాలో ప్రతి సంవత్సరం 7 కోట్ల 50 లక్షల మందికి మలేరియా వ్యాధి సోకుతున్నదనీ, వీరిలో కేవలం ఈ వ్యాధివల్లనే 8 లక్షల మంది మరణిస్తున్నారనీ, మలేరియా కారణంగా అనారోగ్యవంతులై ఇతర వ్యాధులకు పాల్పడి మరొక 8 లక్షల మంది మరణిస్తున్నారనీ చాలా కాలం క్రితమే 1952 లో అంచనా వేశారు.

మలేరియాను కంట్రోలు చెయ్యాలని ఆ సంవత్సరం ఇండియా ప్రభుత్వం అమెరికా సాంకేతిక సహకార కార్యాలయం ఒక ఒడంబడిక చేసుకొన్నాయి. ఈ కార్యక్రమంకోసం అప్పటి నుంచి కిందటి సంవత్సరం వరకు అమెరికా ఇండియాకు మొత్తం 2 కోట్ల 80 లక్షల డాలర్ల ధనసహాయంచేసింది.

ఇండియాలోమలేరియా విశృంఖల విహారం చేస్తున్న ప్రాంతాలలో నివసిస్తున్న 23 కోట్ల మందిలో 17 కోట్ల మందికి ఆ సంవత్సరాలలో అమలు జరుపబడిన కంట్రోలు కార్యక్రమం వల్ల రక్షణకలిగిందని అంచనావేశారు.

మలేరియాను ఇండియాలో సమూలంగా నాశనం చెయ్యాలనేతలంపుతో ఇండియా ప్రభుత్వం,అమెరికా సాంకేతిక సహకార కార్యాలయం ఈ సంవత్సరం మరొక ఒడంబడిక చేసుకొనటంతో ఈ యుద్ధం నూతన ఫీషణ స్వరూపం దాల్చింది.

ఒకవ్యాధిని సమూలంగా నాశనం చెయ్యడానికి, కంట్రోలు చెయ్యడానికి తేడావుంది. ఎలాగంటే, మలేరియా ఎక్కువగా ఉన్న చోట దానిని కంట్రోలుచేస్తే వ్యాధిగ్రస్తుల సంఖ్య చాలావరకు తగ్గిపోయి అది తీవ్ర ఆరోగ్యసమస్యగా ఉండడం పోతుంది. అయితే, మలేరియా తరచుగా సోకని ప్రాంతాలు, వైద్యులు వెళ్ళడానికి దుస్తరంగా ఉండే ప్రాంతాలు జనాభా ఎక్కువగా లేని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి వీటిలో వ్యాధిని కంట్రోలు చెయ్యడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం లేకపోవచ్చు. అందుచేత ఈ వ్యాధినే సమూలంగా నిర్మూలించాలనుకొన్నప్పుడు, ఈ ప్రదేశాలన్నింటిలోకూడా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.

మలేరియాను సమూలంగా నాశనం చెయ్యాలనేది ఈమధ్యనే కొత్తగా తలపెట్టబడిన లక్ష్యం. అయినప్పటికీ, యురుగ్వే, చిలీ, ఫ్రెంచి-గయానా, అమెరికా మున్నగు కొన్ని దేశాలలో ఈ లక్ష్యాన్ని సాధించారు.

ఇండియాలో ఈలక్ష్యాన్ని మూడు నుంచి అయిదు సంవత్సరాలలో సాధించవచ్చు. ప్రారంభంలో కంట్రోలు చర్యలకంటె సమూల వినాశనానికి తీసుకొనే చర్యలకు హెచ్చు ధనం ఖర్చుపెట్టవలసి ఉంటుంది. కాని, దీర్ఘకాల దృష్ట్యాచూస్తే ఈఖర్చు తక్కువే ఉంటుంది. నిర్మూలన కార్యక్రమాలను ప్రారంభించవలసి రావడానికి మరొక అత్యవసరం కూడా ఉన్నది. కొన్ని రకాల మలేరియా దోమలు క్రిమి సంహారక ఔషధాల ఘాటుకు అలవాటు పడిపోయి చావడంలేదనీ, లేదా ఇక కొద్ది కాలానికి అలాగ అలవాటు పడిపోతాయని కొన్ని ఫిర్యాదులు వచ్చాయి.

నూతన నిర్మూలన కార్యక్రమం కోసం వచ్చే మూడు సంవత్సరాలలో 370లక్షల డాలర్లు ఇస్తామని అమెరికా సాంకేతిక సహకార కార్యాలయం వారు వాగ్దానం చేశారు.

ఈ దారుణ వ్యాధిమీద జరిగే యుద్ధానికి ఇండియా మలేరియా పరిశోధనాలయం (మలేరియా ఇన్‌స్టిట్యూటు) నాయకత్వం వహిస్తున్నది. మలేరియా కార్యక్రమంలో శిక్షణాలయంగా ప్రపంచ ప్రసిద్ధి పొందిన సంస్థ ఇది.

ఆంధ్రవిజ్ఞాన లలిత కళా పరిషత్

(స్వ. వి)

గుంటూరు, జులై 11

ఆంధ్ర విజ్ఞాన లలిత కళా పరిషత్ యాజమాన్యాన ప్రసిద్ధ రంగస్థల నటుడయిన శ్రీ కడియాల రత్తయ్య [గుంటూరు వాస్తవ్యులు] గారి సన్మానార్థం ఇటీవల ఏకాదండయ్య హాలులో మహాసభ జరిగింది.

ప్రసిద్ధనటులు, బాపట్ల బోర్డు హైస్కూలు రిటైర్డు ప్రధానోపాధ్యాయులు అగు శ్రీ సింగరాజు నాగభూషణం సభాధ్యక్షత వహించారు.

సభకు శ్రీయుతులు పి.వి. ప్రసాదరావు 'గోల్కొండ పత్రిక', 'దక్కన్ క్రానికల్' పత్రికల విలేఖరి, జ్యోత్స్నా సమితి కార్యదర్శి, పి. వేం. హనుమంతరావు ఎం.ఎ; హిందూకళాశాల ఆంధ్రోపన్యాసకులు, జోత్స్నా సమితిఅధ్యక్షులు, జె సీతారామశాస్త్రి 'ఆంధ్ర పత్రిక' విలేఖరి ఆంధ్ర సంసత్ కార్యదర్శి, కర్పూరపు రామకృష్ణమూర్తి, కర్పూరపు వెంకట నారాయణ, గుడివాడ పుల్లారావు, కుర్చేటి నాగేశ్వరరావు, డి- సీతారామశాస్త్రి సవరం వీరాస్వామి ప్రభృతులు మహాసభకు విచ్చేశారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావుస్వాగతవచనాలు పలికారు.

అనంతరం పరిషత్ అధ్యక్షులు శ్రీ నడింపల్లి నరసింహారావు శ్రీకడియాల రత్తయ్యను గూర్చి ప్రశంసాపూర్వక వాక్యాలు పలికారు.

సభాధ్యక్షులు శ్రీ సింగరాజునాగభూషణం ప్రసంగిస్తూ, శ్రీ కడియాల రత్తయ్య ఆడవేషాలు వేసి ఆంధ్రనాటక రంగస్థలంలో అసమాన కీర్తి ప్రతిష్ఠలు సమార్జించారనీ అలాంటి వారిని, ఆంధ్ర విజ్ఞాన లలిత కళా పరిషత్ సత్కరించటం అన్నివిధాలసముచితంగా ఉన్నదని అన్నారు.

తమకు శ్రీ కడియాల రత్తయ్యతో రంగస్థలంమీదగలఅనుభవాలనుగూర్చి గూడ తెల్పారు.

శ్రీ బండారు రామస్వామినాయుడు గారు శ్రీ కడియాల రత్తయ్య గారి నటనా సామర్థ్యాన్ని గూర్చి ప్రసంగించారు.

బెల్‌గ్రేడ్‌లో డాక్టర్ సి. వి. రామన్

బెల్‌గ్రేడ్, జులై 11

భారతీయ సైంటిస్టు నోబుల్ బహుమతి విజేత అగు డాక్టర్ సి. వి. రామన్ నిన్న బెల్‌గ్రేడుకు వచ్చారు. వీరు యిక్కడ పెక్కు రోజులు ఉంటారు. బెల్‌గ్రేడ్, జాగ్రెబ్, జుబ్లాజానాలోని సైంటిఫిక్ సంస్థల దర్శించగలరు. నిన్న వింటికా వద్దగల న్యూక్లియర్ ఇన్‌స్టిట్యూటును దర్శించారు.

సారా నేరాలు

(స్వ. వి)

గుంటూరు, జులై 11

పట్టణ పోలీసువారు పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. రామస్వామి గారి ఆధ్వర్యాన నిరంతరం జరిపిన కృషి కారణంగా గత నెలలో 369 మందిపై సారా నేరాలు మోపారు. 48 గాలన్ల సారా పట్టుబడినది.

32 మంది స్త్రీలను వ్యభిచార నిర్మూలన చట్టంక్రింద నిర్బంధంలో ఉంచారు. వ్యభిచారం గృహాన్ని నిర్వహిస్తున్న కారణంగా ఒక స్త్రీపై నేరారోపణ చేశారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం ఈ విధంగా జరుగుతుంది. దేశమంతటా మూడు సంవత్సరాల పాటు విపరీతంగా మందు చల్లుతారు. ఇదే కాలంలో సంవత్సరానికి రెండుసార్లు మలేరియా ప్రాంతాలలోని అన్ని యిళ్లల్లోను, పశువుల శాలల్లోనుమందు చల్లుతారు. మలేరియా వ్యాధిబాధ అంతగా లేని ప్రాంతాలలో సంవత్సరాని కొకసారి చల్లుతారు. ఇదంతా కలిసి మొదటిదశ కార్యక్రమం.

ఇక రెండవదశను పర్యవేక్షణదశ అంటారు. ఇది కడపటి సంవత్సరం జరిగే కార్యక్రమం. ఈ దశలో మలేరియా ఆఫీసర్లు, ఇతర సిబ్బంది మలేరియా ప్రాంతాలను ఒక కంటితో కనిపెట్టి చూస్తుంటారు. ఈదశ 1963-64లో పూర్తవుతుంది.

ఈ మహాయుద్ధ కాండవల్ల కలిగే కొన్ని ప్రయోజనాలేవి? మలేరియా నిర్మూలన అయినవాడు ప్రజలు ఉత్పత్తులను ఎంత హెచ్చుగా చెయ్యగలరో సూచిస్తూ మలేరియా ఇన్‌స్టిట్యూటు వారు 1956లో "ఇండియాలో మలేరియా నిర్మూలన కార్యక్రమ సారాంశం" అనే పేరుతో ఒక కరపత్రాన్ని ప్రచురించారు.

ఈ సంవత్సరంలో ఇంతకు ముందు అమెరికా సాంకేతిక సహకార కార్యాలయంవారు పర్వేదశంమైసూర్ రాష్ట్రం గురించి ఒక అంచనా తయారు చేశారు. ఈ రాష్ట్రంలో మలేరియా కంట్రోలు కోసం ఖర్చు చేయబడిన ప్రతి ఒక్క రూపాయకు ప్రతిఫలంగా పండిన అదనపు పంటలు, ప్రజలు నిల్వచేసుకొన్న ఆదాయాలు సంపాదనలు మొత్తం 97 రూపాయల విలువకలవని వానిలో పేర్కొన్నారు.

షెడ్యూల్డు క్రైబ్స్‌కు ఉద్యోగాలు

హైదరాబాద్, జులై 11

షెడ్యూల్డు క్రైబ్స్ కు చెందిన వారికి ప్రత్యేకించిన ఉద్యోగాలన్నిటికి సరిపడినన్ని దరఖాస్తులు రానిసందర్భములో సదరు మిగిలిన కాళీలను ఈ జాతికిచెందిన మరొకదరఖాస్తువచ్చేంతవరకు నిలిపి వుంచవలసినదని లేదా వీలుంటే డిగ్రీ లేనివారికి అయినను యివ్వించవలసిందని ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డు క్రైబ్స్ సలహా సంఘ సభ్యులు శ్రీ దేవరకొండ హనుమంతరావుగారు తంతి తపాలా శాఖా అసిస్టెంటు అకౌంటెంటు జనరల్ శ్రీ రాఘవమీనన్ గారిని ఈ రోజు వారి ఆఫీసులో కలసి విజ్ఞప్తిచేశారు.

ఈసందర్భములో శ్రీ హనుమంతరావుగారు ఈక్రింది ప్రకటన చేశారు. యిటీవల ఈ శాఖకు చెందిన ఆఫీసుల్లో పనిచేయడానికి కొన్ని ఉద్యోగాలకు దరఖాస్తులు విలువబడినవి. యిందులో యు. డి. గుమాస్తాలు 3, యల్. డి. గుమాస్తాలు 2, సార్టల్ గుమాస్తా 1, క్రైబ్సు కు కేటాయించబడినవి. యిందుకువిద్యాయోగ్యతలు వరుసగా బి. ఎ: ఇంటర్ మీడియట్, యస్. యస్. యల్. సి. ప్యాసైయుండవలెనని నిర్ణయించబడింది. యిప్పుడు విచారించగా యు. డి. గుమాస్తాలలో పీరికి కేటాయించబడిన కోటాకు బి. ఎ. ప్యాసైనవారి దరఖాస్తులు ఒక్కటి మాత్రమే వచ్చిందని తెలిసింది. ఈలాంటి సందర్భాలలో వీరికి ప్రత్యేకించిన కోటాకు నిర్ణయించబడిన అర్హతతోకూడిన దరఖాస్తులువచ్చేంతవరకు సదరుఉద్యోగాలను పూర్తిచేయకుండా వుంచవలెనని లేదా అర్హత కలిగిన అభ్యర్థులు వచ్చేంతవరకు బి.ఎ. తప్పిన వారినైనా తీసికోవలసిందని ఈలాగే మిగతా ఉద్యోగాల సందర్భములో కూడా అనుసరించవలసిందని విజ్ఞప్తి చేశారు.

క్రైబ్స్ పేరు చెప్పుకొని కొండకావు, కొండరెడ్డి వగైరా పేర్లతో కళాశాలల్లో సీట్లు, ఉద్యోగావకాశాలు, స్కాలర్‌షిప్పులు సంపాదించుటకు యిటీవల ప్రయత్నం చేసినట్లు తెలియుచున్నది. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు తగిన జాగ్రత్త తీసికొని ఈ జాతులవారికి అపకారం జరుగకుండా చూడవలసిందని కూడా శ్రీ రాఘవమీనన్ గారిని అభ్యర్థించారు.

గజేంద్రవరదరాజు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమిషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు. జూలై 11

120- శేర్లు. పల్లా ఒక్కంటికి

బొడ్డుబియ్యం	66 8-0	58-0-0
నెంబర్లు కొ॥	59 8 0	62-0-0
సాంబర్లు కొ॥	63-0-0	69-0-0
గూకలు	35-0-0	40-0-0
వరంగల్ సాం॥ కొ॥	66-8-0	71-0-0
కందులు పెద్దవి	59-0-0	61-8-0
కందులు చిన్నవి		51-0-0
మినుములు	52-12-0	54-12-0
పెసగలు	47-8-0	50-0-0
తెల్లం	41-0-0	45-0-0
పెసర్లు కొత్తవి		70-0-0
తెల్లజొన్నలు	38-0-0	40-8-0
పచ్చ జొన్నలు		40-8-0
మిరపకాయలు	165-0-0	190-0-0
పసుపు		61-0-0
పుల్లిగడ్డ కొ॥	18-6-0	21-0-0
చింతపండు కొ॥	48-0-0	65 0-0
తెల్లనువ్వులు	112-0-0	114-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	80-0-0	81-0-0
చిన్నకందిపప్పు	75-0-0	72-0-0
సెనగపప్పు		60-0-0
పెసరపప్పు		88-0-0
మినుపపప్పు	74-0-0	75-0-0
లంకపిండి	56-0-0	57-0-0
ఆముదాలు		62-8-0
12 శేర్ల మణుగు		
అల్లం	6-8-0	7-0-0
యెల్లిగడ్డ	6-0-0	9-0-0

మీ కొఱకు
గోల్డ్ బార్
గిఫ్టు యోజన
జరమ్స్‌కట్టర్
క్వీన్స్-
గ్రైప్‌వాటర్
క్వీన్స్‌బామ్
దయచేయండి
పూరన్‌దాస్
రన్‌చోడ్ దాస్
& సన్స్
హైదరాబాద్-(ద)

కన్సెషన్ రేట్ల తిరుగు టికెట్లు

సెంట్రల్ మరియు పశ్చిమ రైల్వేలలో 15-7-1958 నుంచి 15-9-58 వరకు రైలుతో రెండు తేదీలూ కలుపుకొని 1, 2, 3 తరగతుల ప్రయాణీకులకు 1 న్నర సింగిల్ ప్రయాణపు రేట్లతో తగ్గింపు ధర తిరుగు ప్రయాణపు టికెట్లు లోకల్ బండ్లలోను ప్రతీ మైలులలోనూ ఈక్రింది నిబంధనలకు లోబడి ఇవ్వబడును.

ఒకదానికొకటి 300 మైళ్ల దూరములో నున్న రెండు స్టేషనుల మధ్య ఈ టికెట్లు జారీచేయబడును. 301 మైళ్లకంటె తక్కువ దూరముగల స్టేషనులకు రెండు సింగిల్ ప్రయాణపు చార్జీలు కలసి 301 మైళ్ల చవుక రిటరన్ టిక్కెట్టు విలువకంటే ఎక్కువైనచో 301 మైళ్లకు ఇచ్చినట్లే రిటరన్ టికెట్లు ఇవ్వబడును.

రిటరన్ టికెట్లు వాడుకొనే కాలపరిమితి ఈ క్రింది విధముగా ఉండును. ఇచ్చినరోజు అర్ధరాత్రినుంచి లెక్కలోకి తీసుకోబడును.

301 నుంచి 500 మైళ్లవరకు	20 రోజులు	
501 నుంచి 750 మైళ్లవరకు	25 ,,	
751 నుంచి పైన	30 ,,	

అడ్వాన్స్ బుకింగ్ అనుమతింపబడే సందర్భములో టికెట్టు మన్నిక కాలము బయటకు ప్రయాణము కానున్న రోజు అర్ధరాత్రినుంచి లెక్కించబడును. ఏవిధముగానూ టికెట్టు మన్నిక కాలము పొడిగింపబడదు. ప్రయాణదూరములో కొంతభాగము ప్రయాణించకపోయినను చార్జీలో ఏభాగమున్నూ ముదరా ఇవ్వబడదు.

30-9-1958 అర్ధరాత్రి దాటిన తర్వాత తిరుగు ప్రయాణమును పూర్తిచేసికొనే అవకాశము ఏవిధముగానూ, ఏపరిస్థితులక్రిందనూ ఈ రిటరన్ టిక్కెట్టులకు కలుగదు.

తిరుగు ప్రయాణములో ప్రయాణమును ఆపుట అనుమతింపబడదు. బయటికివెళ్లు ప్రయాణములోనే మామూలు సింగిల్ ప్రయాణపుటిక్కెట్టు గల వారికి వర్తించే నియమముల ప్రకారము, ప్రయాణముఆపుకోవచ్చును.

తగ్గింపురేటు తిరుగు ప్రయాణపు టిక్కెట్టు తిరుగు సగముపై ప్రయాణ ప్రారంభమునకు ముందు కారీఖు వేయించుటలో ఈక్రింది విధానములలో దేనినైన అవలంబించవచ్చును.

(ఎ) బుకింగ్ కిటికీవద్ద బుకింగ్ క్లర్కుచే తేదీ ముద్రణయంత్రముచే

(బి) గేటువద్ద టికెట్ కలెక్టర్‌చే సిరాతోగాని ఇంక్ పెన్సిల్‌తోగాని,

(సి) ప్రయాణీకుడే స్వయముగా సిరాతోగాని ఇంక్ పెన్సిల్‌తోగాని

పై విధముగా తేదీవేయబడని తిరుగు సగం టిక్కెట్లుగల ప్రయాణీకులపై క్రింది విధముగా చార్జీ విధించబడును.

1) ఇదివరకే చెల్లింపబడిన తగ్గింపు ధరకున్నూ రెండు సింగిల్ ప్రయాణముగలకున్నూ అంత మొత్తం దూరమునకు అయేచార్జీ తేడా వసూలు చేయబడును. దీనితోపాటు

2) 1వ ఐటంలో చెప్పబడిన తేడా పైకమునకు ఎక్సెస్ అనగా డబుల్ చార్జీయున్నూ, టికెట్టు 1కి గరిష్ఠ ప్రమాణముగా రు. 5 న్నూ వసూలు చేయబడును. 3 ఏళ్లుదాటి 12 ఏళ్లలోపున ఉన్న పిల్లలకు కన్సెషనల్ చార్జీలో సగం మొత్తం వసూలు చేయబడును.

పూర్తి వివరములు వీటికి సంబంధించిన స్టేషన్ మాస్టరులనుండి పొందవచ్చును.

మధ్య పశ్చిమ రైల్వేలు

ప్రకటన

వనపర్తి మునసబుకోర్టు

శ్రీ మహబూబ్ ఇలాహిఖాన్ బి. ఎ. ఎల్. ఎల్. బి
మునసబు వనపర్తి.

నం. 39/2/1958.

విషయము:- వరకటం వెంకటరెడ్డి వారసత్వపు సర్టిఫికేటు:—

(1) వెంకటరామారెడ్డి తండ్రిపేరు వెంకటరెడ్డి,

(2) రామలక్ష్మమ్మ భర్తపేరు మహబూబ్‌రెడ్డి,

(3) లక్ష్మీదేవమ్మ భర్తపేరు వెంకటరెడ్డి అనువారలు వరకటం వెంకటరెడ్డి సా॥ ఆత్మకూర్, జిల్లా మహబూబ్‌నగరం గతించినాడని లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి అతనికి రావలసిన పాలిసీ మొత్తం రూ॥ 988.94 న. పై. ను గురించి తామే వారసులమని తమపేరట వారసత్వపు సర్టిఫికెట్టు ఇప్పించవలసినదిగా పిటిషన్ దాఖలు చేసినారు. కనుక ఈ విషయములో యెవరికైన యేవిధమైన ఆక్షేపణలు లేక హక్కులుండినఎడల తేది 4-8-1958 లోగా ఈ కోర్టులో స్వంతంగానైన లేక వకీలుద్వారాగాని హాజరుఅయి, మీ సమాధానమును తెలుపుకొనవలయును. లేనిఎడల సదరువారు గడిచినతర్వాత పిటిషనర్లకు చట్టరీత్యా సర్టిఫికెట్టు ఇవ్వబడును.

నేడు 4 జులై 1958 న. నా సంతకము మరియు ముద్రతో ఈ ప్రకటన విడుదల చేయబడినది.

లై ఆర్డర్
రామచంద్రరావు
సిరస్తేదార్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

నల్లగొండ జిల్లా, నల్లగొండ పట్టణంలో పోలీసు సిబ్బందికి నివాస వసతి గృహాలు నిర్మించుటకై హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల పి. డబ్ల్యు. డి. మెదక్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే 12-8-1958 తేది సాయంత్రం 3 గంటలవరకు రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	వివరములు	వర్తన
1.	కంట్రాక్టు పద్ధతి	.. పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం	.. రూ. 5350
3.	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	.. రూ. 5350
4.	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	.. ఒక సంవత్సరం

ప్లానులు, స్పెసిఫికేషన్లతోసహా టెండరుపత్రములు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయము నుండి సెట్టు 1 కి అమ్మకం పన్నుతోసహా రు. 15-80 లు రొక్కంగాచెల్లించి 25-7-58 నుండి 9-8-1958 వరకు ఆఫీసు పనిచేయు ఏరోజైనా పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.

దివాన్‌దేవిడి వద్ద గొప్ప వేలం

నేడు తనిఖీ, రేపు ఉ॥ 10-0 గం॥ వేలం

రంగూన్ టేక్‌దూలములు, రాట్టర్లు, ప్లాంకులు, తలుపులు, కిటికీలు, ఇనుపదూలములు, గిర్డర్లు, వేలాది జింక్‌షీట్లు, మంగుళూరు పెంకు (కవేలీలు) మరియు వేలాది నిర్మాణమునకు పనికివచ్చు వస్తువులు, గృహాలంకరణలకు అత్యవసరమయిన పర్నిచర్, క్రాకరి, డ్యూరీలు, ఎలక్ట్రిక్ పంఖాలు, సైకిళ్లు వేలమునకు సిద్ధముగా నున్నవి.

జె. మూసా అండ్ సన్సు
గవర్నమెంట్ & పబ్లిక్ అక్షనీర్స్
ఫోన్: 5111.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad(A.P)

4 వ వారము

జలరుహా వారి
రాజనందిని
దర్శకత్వము... వేదాంతం రాఘవయ్య

తా॥ అంజలీదేవి, జి. వరలక్ష్మి, క్రిష్ణకుమారి, గిరిజ, రాగిణి, ఎన్. టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల, కె. వి. ఎస్. శర్మ, మహంకాళి.

దీపక్ & రాజేశ